మా కలం - సామాన్యుడి బలం
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



AP State General Secretary
MALAMAHANADU

AP State Joint Secretary
National Consumer Right Commission

Founder & Chairman
Swarna Sagaram Foundation

Dr. DAMA VIJAYKUMAR B.A., LLB
EDITOR
SWARNA SAGARAM TELUGU DAILY

9440352036
9666038944
vkdvijay09@gmail.com



మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 130 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | బుధవారం 7 మే 2025 | వెల : 2-00




## నేడు సత్యవేడుకు లోకేశ్

స్వర్ణసాగరం సత్యవేడు

రాష్ట్ర విద్య, ఐటీశాఖ మంత్రి టీడీపీ జాతీయ ప్రధాన కార్య దర్శి, నారా లోకేశ్ బుధ, గురువారాల్లో సత్యవేడు నియో జకవర్గంలో పర్యటించనున్నారు. బుధవారం సాయంత్రం 3.40 గంటలకు తిరుపతి విమానాశ్రయానికి చేరుకుని రోడ్డు మార్గాన 5.10 గంటలకు సత్యవేడుకు వస్తారు. వీఎంకే కల్యాణ మండపం ఎదురుగా ఏర్పాటు చేసిన శిబిరంలో జరిగే టీడీపీ సమన్వయ సమావేశంలో పాల్గొంటారు. గతంలో పార్టీ చేపట్టిన భవిష్యత్తుకు గ్యారంటీ, సభ్యత్వ నమోదు తదితర కార్యక్రమాల నిర్వహణలో ముందు వరుసలో నిలిచిన టీడీపీ కార్యకర్తలను సన్మానిస్తారు. 6.30 నుంచి 8 గంటల వరకు నియోజకవర్గ నాయకులతో సమావేశం అవుతారు. రాత్రి సత్యవేడులోనే బస చేస్తారు. తిరిగి గురువారం ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు ప్రజా దర్బార్ నిర్వహించి, ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారని పార్టీ వర్గాలు వెల్లడించాయి. అనంతరం రోడ్డు మార్గాన బయలుదేరి 11 గంటలకు శ్రీసిటీకి చేరుకుంటారు. అక్కడ ఎల్‌జీ పరిశ్రమ భూమిపూజలో పాల్గొంటారు. రోడ్డు మార్గం ద్వారా 2.30 గంటలకు తిరుపతి విమానాశ్రయానికి చేరుకుని హైదరాబాద్‌కు వెళతారు..

శ్రేణుల్లో ఆశలు: మంత్రి నారా లోకేశ్ బుధవారం సత్యవేడు నియోజకవర్గంలో టీడీపీ శ్రేణులతో సమావేశం అవుతుండడంతో ఇక్కడి రాజకీయాలపై జిల్లా అంతా ఆసక్తి నెలకొంది. టీడీపీకి తొలి నుంచీ బలమైన పట్టున్న నియోజకవర్గంలో వర్గవిభేదాలు తారస్థాయిలో ఉన్న సమయంలో లోకేశ్ ఈ సమా వేశం నిర్వహిస్తున్నారు. ఎమ్మెల్యే ఆదిమూలంపై పార్టీ సస్పెన్షన్ తొలగుతుందా? నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జిగా ఎవరిని నియమించబోతున్నారు? అనే అంశాలు చర్చగా మారిన నేపథ్యంలో లోకేశ్ అన్నీ చక్కదిద్దుతారనే ఆశాభావంతో ఆ పార్టీ శ్రేణులు ఉన్నాయి

## పోలవరం ప్రాజెక్టు పూర్తితో నదుల అనుసంధానంకు శ్రీకారం



- పెండింగ్ డిజైన్స్‌కి వెంటనే అనుమతులు ఇవ్వాలని కోరిన మంత్రి నిమ్మల
- విదేశీ నిపుణుల బృందాన్ని మంత్రి నిమ్మల రామానాయుడు

స్వర్ణసాగరం అమరావతి

రాష్ట్ర అభివృద్ధికి, పోలవరం ప్రాజెక్ట్ పూర్తికి అవినాభావ సంబంధం ఉందని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు విదేశీ నిపుణుల బృందానికి చెప్పారు. అలాగే జాతీయస్థాయిలో నదుల అనుసంధానానికి పోలవరం ప్రాజెక్టు పూర్తికి విడదీయలేని పరస్పర ఆధార ప్రాజెక్టులుగా మంత్రి అభివర్ణించారు. అందువల్లనే ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా పోలవరం పై ప్రత్యేక దృష్టి నిలిపారని మంత్రి వివరించారు. పోలవరం ప్రాజెక్ట్ పూర్తికి సాంకేతిక సలహాలు ఇవ్వడానికి వచ్చిన విదేశీ నిపుణుల బృందాన్ని మంత్రి నిమ్మల రామానాయుడు మంగళవారం కలిశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాల్సిన ఆవశ్యకతను, అవసరాన్ని నిపుణుల బృందానికి తెలియజెప్పారు. ముందు నిర్దేశించుకున్న లక్ష్యం ప్రకారం 2027

- మిగతా3లో

## దేవదాయలో పోస్టుల భర్తీకి గ్రీన్‌సిగ్నల్

- 6 డిప్యూటీ కమిషనర్ పోస్టులు సహా
- 137 ఉద్యోగాలు భర్తీ చేయాలని సీఎం ఆదేశం
- 200 వైదిక సిబ్బంది నియామకానికి ఆమోదం
- 16 ప్రముఖ ఆలయాల్లో నిత్యాన్నదానం అమలు
- 23 ఆలయాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్
- దేవదాయ శాఖపై సమీక్షలో చంద్రబాబు ఆదేశాలు
- ఖాళీలపై 'ఆంధ్రజ్యోతి'లో పలుమార్లు కథనాలు



స్వర్ణసాగరం అమరావతి

దేవదాయ శాఖలో ఎప్పటి నుంచో ఖాళీగా ఉన్న డిప్యూటీ కమిషనర్, గ్రేడ్-1, 3 ఈవోలతో సహా అన్ని పోస్టుల భర్తీకి సీఎం చంద్రబాబు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. మంగళవారం ఆయన సచివాలయంలో దేవదాయ శాఖపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సింహాచలం ఘటనతో పాటు ఆలయాల నిర్వహణ, అభివృద్ధిపై సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా దేవదాయ శాఖ, ఆలయాల్లో ఖాళీల భర్తీకి సీఎం ఆమోదం తెలిపారు. ఐదు విభాగాల్లో 137 పోస్టులను డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ విధానంలో భర్తీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఆరు డిప్యూటీ కమిషనర్, 5 అసిస్టెంట్ కమిషనర్ పోస్టులతో పాటు ఆరు గ్రేడ్-1 ఈవో, 104 గ్రేడ్-3 ఈవో పోస్టులు, 16 జూనియర్ అసిస్టెంట్ పోస్టులు భర్తీ చేయాలని సూచించారు. ఈ నియామక ప్రక్రియ త్వరగా పూర్తి చేసి ఆలయాలు సమర్థంగా నిర్వహించేలా చూడాలని స్పష్టం చేశారు. అలాగే 200 వరకు ఉన్న వైదిక సిబ్బంది ఖాళీలను కూడా అర్హులతో భర్తీ చేయాలని ఆదేశించారు. దేవదాయ శాఖలో పోస్టుల ఖాళీలపై 'ఆంధ్రజ్యోతి' పలుమార్లు పథకాలు ప్రచురించింది. సింహాచలం ఘటన తర్వాత కూడా "దేవుడి శాఖకు ఇన్‌చార్జిలే దిక్కు" శీర్షికన ప్రత్యేక కథనం ఇచ్చింది. ఈ నేపథ్యంలో స్పందించిన సీఎం చంద్రబాబు శాఖలో అన్ని కేడర్లలోని పోస్టుల భర్తీ చేయాలని ఆదేశించారు.

- మిగతా3లో


## యుద్ధానికి సిద్ధమా?

- భారత్, పాకిస్థాన్‌ల మధ్య తీవ్ర ఉద్రిక్త వాతావరణం
- ఈ రెండు దేశాల మధ్య యుద్ధం తప్పదనే వార్తలు వైరల్
- యుద్ధం చేయాలంటే భారీగా నిధులు కలిగి ఉండాలి
- అది కూడా బిలియన్లు, ట్రిలియన్లలో నగదు ఉండాలి
- ఈ యుద్ధం తర్వాత ఏ దేశమైనా మళ్లీ తిరిగి కోలుకోవాలంటే చాలా ఏళ్లు పడుతుంది.

2



## రోడ్డు ప్రమాద బాధితులకు కేంద్రం కొత్త పథకం



పాక్ ఉగ్రస్థావరాలపై భారత సైన్యం మెరుపు దాడులు.. ఆపరేషన్ సింధూర్ స్టార్ట్

పాకిస్థాన్‌లోని బహవల్‌పూర్‌లో మిసైల్ దాడితో తరలిపోతున్న ప్రజలు

పాక్‌పై ప్రతీకార దాడులు ప్రారంభించిన భారత్..మొత్తం 9 ఉగ్ర స్థావరాలు ధ్వంసం

న్యూఢిల్లీ : పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత భారత సైన్యం మెరుపు దాడులు ప్రారంభించింది. ఆపరేషన్ సింధూర్ పేరుతో ఉగ్ర శిబిరాలపై భారత సైన్యం దాడి చేసి పాక్ ఆక్రమిత కశ్మీర్‌తోపాటు పాకిస్థాన్‌లోని ఉగ్రవాదుల స్థావరాలను ధ్వంసం చేసింది. మొత్తం 9 ఉగ్ర స్థావరాలను, వారి సదుపాయాలను భారత సైన్యం ధ్వంసం చేసినట్లు తెలిసింది. అత్యంత కచ్చితత్వంతో ఈ దాడులు జరపడం విశేషం. ఈ దాడులకు సంబంధించిన వివరాలను త్వరలో వెల్లడిస్తామని రక్షణ శాఖ ప్రకటించింది. కాగా భారత సైన్యం దాడులను పాకిస్థాన్ సైన్యం నిర్ధారించింది. భారత్ దాడి చేసిందని ప్రకటించింది.

## గాలికి ఏడేళ్ల జైలు

- ఓబుళాపురం గనుల అక్రమ తవ్వకాల్లో గాలి జనార్దన్‌రెడ్డి దోషే
- 14 ఏళ్ల విచారణ తర్వాత సీబీఐ న్యాయస్థానం తీర్పు
- మరో ముగ్గురికి ఆయనతో పాటు ఏడేళ్ల కారాగారం
- నిర్దోషులుగా సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఐఏఎస్ కృపానందం
- తన ప్రజా సేవను గుర్తించి, తన వయస్సును పరిగణలోకి
- తీసుకొని శిక్షను తగ్గించాలని జడ్జిని అభ్యర్థించిన గాలి
- ఆరోపణలు రుజువయ్యాయి..
- మీకు యావజ్జీవం ఎందుకు విధించవద్దు?

.. అని ప్రశ్నించిన న్యాయమూర్తి

- తీర్పు వెలువడగానే చంచల్‌గూడకు గాలి తరలింపు
- జైలు శిక్ష నేపథ్యంలో గాలి ఎమ్మెల్యే పదవికి గండం
- 'ఓబుళాపురం'తో అప్పట్లోనే ఖజానాకు 884 కోట్ల నష్టం



హైదరాబాద్,

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన ఓబుళాపురం ఇనుప ఖనిజం గనుల అక్రమ తవ్వకాల కేసులో మైనింగ్ మాఫియా డాన్, కర్ణాటక ఎమ్మెల్యే గాలి జనార్దన్‌రెడ్డిని సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం దోషిగా నిర్ధారించింది. ఏడేళ్ల కారాగార శిక్ష విధించింది. ఆయనతోపాటు ఈ కేసులో నిందితులుగా ఉన్న మరో ముగ్గురికి కూడా ఏడేళ్ల కారాగార శిక్షను ఖరారు చేసింది. 14 ఏళ్ల సుదీర్ఘ విచారణానంతరం సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం ప్రిన్సిపల్ స్పెషల్ జడ్జి టి.రఘురామ్ మంగళవారం తీర్పునిచ్చారు. ఆంధ్ర, కర్ణాటక సరిహద్దుల్లో అనంతపురం జిల్లా ఓబుళాపురంలో గాలి జనార్దన్‌రెడ్డికి చెందిన ఓబుళాపురం మైనింగ్ కంపెనీ 2007-09 మధ్యకాలంలో యధేచ్ఛగా అక్రమ తవ్వకాలకు పాల్పడిందని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేసులు పెట్టింది.ఐపీసీ 120బి (నేరపూరిత కుట్ర), 420 (మోసం), 409, 468, 471 (ఫోర్జరీ), అవినీతి నిరోధక యాక్ట్‌లోని సెక్షన్లు 13 (2), 13 (1)(డి) సెక్షన్ల కింద 2009లో కేసు నమోదైంది. కేసును సీబీఐతో దర్యాప్తు చేయించాలని అప్పటి ముఖ్యమంత్రి రోశయ్య కేంద్రానికి లేఖ రాయడంతో సీబీఐ రంగంలోకి దిగింది. సరిహద్దులను కూడా మార్చేసి, నిబంధనలకు విరుద్ధంగా జరిపిన తవ్వకాల వల్ల రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు అప్పట్లోనే

- మిగతా3లో

## మే 7 నుంచి కొత్త రేషన్‌కార్డులకు దరఖాస్తుల స్వీకరణ



- పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్
- కొత్త కార్డులు జారీ, రేషన్‌కార్డు స్ప్లిట్, కొత్త సభ్యుల చేరిక, చిరునామా మార్పులు చేసేందుకు అవకాశం
- క్యూఆర్ కోడ్‌తో కూడిన స్మార్ట్ రేషన్‌కార్డును జారీ చేస్తాం
- క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే గడిచిన ఆరు నెలలుగా తీసుకున్న రేషన్ వివరాలు కనిపిస్తాయి



## పాత బంకర్లను పునురుద్ధరిస్తున్న ఇండియన్ ఆర్మీ

- పాక్ ఉగ్రవాదులను వెంటాడి వేటాడుతామంటూ భారత్ భీషణ ప్రతిజ్ఞ చేయడంతో యుద్ధ మేఘాలు
- అంతర్జాతీయ సరిహద్దుల వెంబడి దశాబ్దాల నాటి పాత బంకర్లను పునరుద్ధరించే పనులను ఇండియన్ ఆర్మీ చేపట్టింది
- కంచుకోట లాంటి ఈ బంకర్లను 1965, 1971 యుద్ధ సమయాల్లో ఆర్మీ వినియోగంలోకి తెచ్చింది.

మోకలం - సామాన్యుడి బలం
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# యుద్ధానికి సిద్ధమా?

**న్యూఢిల్లీ:** జమ్మూకశ్మీర్‌లో ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్‌ల మధ్య తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో ఈ రెండు దేశాల మధ్య యుద్ధం తప్పదనే వార్తలు వైరల్ అవుతున్నాయి. ఈ దేశాల మధ్య యుద్ధం ప్రారంభమైతే గెలుపు ఓటములు అనేవి తర్వాత సంగతి.. ముందుగా యుద్ధం చేయాలంటే భారీగా నిధులు కలిగి ఉండాలి. అది కూడా బిలియన్లు, ట్రిలియన్లలో నగదు ఉండాలి. మరి భారత్, పాకిస్థాన్ దేశాలకు అంత భారీగా నిధులు ఉన్నాయా? అదీకాక యుద్ధాల వల్ల భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సైతం సంభవిస్తుంది. అలాగే భారీగా ఆయుధ సంపత్తి సైతం కలిగి ఉండి తీరాలన్నది సుస్పష్టం. అంతేకాదు.. ఈ యుద్ధం తర్వాత ఏ దేశమైనా మళ్లీ తిరిగి కోలుకోవాలంటే చాలా ఏళ్లు పడుతుంది. అది కూడా అంత ఆషామాషీ వ్యవహారం కాదన్న సంగతి అందరికీ తెలిసిందే.



**యుద్ధం ప్రారంభమే కాకూడదు..**

ఇక యుద్ధం అనేది ప్రారంభమే కాకూడదు. ఓ వేళ ప్రారంభమైతే.. దానిని ఆపే శక్తి ఆ యుద్ధాన్ని ప్రారంభించిన ఆ దేశాల చేతుల్లో ఉండదన్న విషయం కూడా విధితమే. అందుకు గత చరిత్రలోనే కాదు.. ప్రస్తుతం రష్యా, ఉక్రెయిన్ల మధ్య జరుగుతోన్న యుద్ధాన్ని పరిశీలిస్తే పరిస్థితులు ఇట్టే బోధపడతాయి. దాదాపు 1990లో ఓ సంస్థ సర్వే ప్రకారం పాకిస్థాన్ తో సుమారు 1000 గంటలపాటు భారత్ యుద్ధం చేస్తే.. అందుకు రూ. 27 వేల కోట్ల ఖర్చువుతుందని ఓ అంచనా. దాదాపు 4 దశాబ్దాల క్రితం జరిగిన తర్వాత ఈ సర్వేను పరిశీలిస్తే.. ప్రస్తుతం ఇదే సమయంలో పాక్ తో యుద్ధానికి దిగితే భారత్ కు అయ్యే ఖర్చు విలువ దాదాపు కొన్ని వందల రెట్లు పెరిగే అవకాశముంది. నాడు యుద్ధ ఖర్చు వేల కోట్లలో ఉంటే.. నేడు అది లక్షల కోట్లలోకి ఎగబాకిందన్నది సుస్పష్టం. అలాగే పాకిస్థాన్ కు సైతం దాదాపుగా ఇదే రీతిలో ఖర్చుతో కూడుకున్న వ్యవహారం కానుంది.

**ఆ రంగానికే భారీగా నిధులు..**

అలాగే ప్రతి ఏటా బడ్జెట్ కేటాయింపుల్లో రక్షణ రంగానికి భారీగా కేంద్రం నిధులు కేటాయిస్తుందన్న సంగతి అందరికీ తెలిసిందే. గతేడాది అంటే.. 2024-25 మధ్య రక్షణ రంగానికి రూ. 6.21 లక్షల కోట్లు కేటాయించింది. ఒకవేళ యుద్ధం జరిగితే మాత్రం ఆ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంటుదన్నది ఎవరు కాదనలేని సత్యం. ఇక భారత్ లో విదేశీ మారక నిల్వలు సైతం రూ.681.15 బిలియన్ డాలర్లు ఉన్నాయి. ఇవి కూడా యుద్ధ అగ్ని గుండంలో సమిధి కాక తప్పదనే వాదన కూడా వినిపిస్తోంది.

**ఒక వేళ యుద్ధం జరిగితే మాత్రం..**

ఈ యుద్ధం కారణంగా రెండు దేశాల్లోని దాదాపు అన్ని రంగాలపై పన్నులు విధించే అవకాశముంది. ఇది సామాన్యుడిపై సైతం భారం పడే అవకాశముంది. ఇది ప్రపంచ మార్కెట్ లో భారత్ తయారు చేసే ఉత్పత్తులపై పడే అవకాశం ఉంది. ఇప్పటికే భారత్ లో జీఎస్టీ పేరిట ప్రతి దానిపై పన్ను పోటు తప్పడం లేదు. ఇక యుద్ధం జరిగితే మాత్రం పన్ను పోటు అలా ఇలా కాదు.. ఓ రేంజ్ లో ఉంటేందనే వాదన ఉంది. అలాగే సబ్సిడీ మీద ప్రభుత్వం పలు పథకాలను అందిస్తోంది. వీటికి సైతం దాదాపుగా కోత పడే అవకాశముంది. అలాగే రుణాల కోసం అంతర్జాతీయ ద్రవ్య నిధుతోపాటు ప్రపంచ బ్యాంకుల ముందు ఈ దేశాలు మోకరిల్లే పరిస్థితి ఏర్పడుతోంది.

**వార్ ట్యాక్స్ అంటే..**

యుద్ధం అంటేనే విపత్కర పరిస్థితుల్లో చోటు చేసుకుంటుంది. సాధారణ సమయంలో ప్రజలపై పన్నులను ప్రభుత్వం విధిస్తోంది. కానీ యుద్ధం జరిగితే మరిన్ని నిధులు ప్రభుత్వానికి అత్యవసరమవుతాయి. అలాంటి వేళ.. వార్ ట్యాక్స్‌ను ప్రభుత్వం విధిస్తుంది. అది కూడా ఎందుకంటే.. ఇంకా సోదాహరణగా చెప్పాలంటే.. సైనికులు కోసం.. యుద్ధ సామాగ్రి కోసం, వారికి ఆహారం అందించడం కోసం, సైనికులను తరలించేందుకు తదితర అంశాలు చాలా ఖర్చుతో కూడిన వ్యవహారం. అందుకు భారీగా నిధులు అవసరమవుతాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వార్ ట్యాక్స్ విధించే అవకాశముంది.

**ఇప్పటికే పరిస్థితి దారుణం..**

ఇప్పటికే భారత్, పాకిస్థాన్ ల మధ్య ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఇరుదేశాలూ పలు ఆంక్షలు విధించుకున్నాయి. అందులో భాగంగా ఇరు దేశాలు తమ గగనతలంలో ప్రత్యర్థి దేశాల విమాన రాకపోకలపై నిషేధం విధించుకున్నాయి. ఈ కారణంగా భారత్ నుంచి యూరప్, బ్రిటన్, ఉత్తర అమెరికా దేశాలకు వెళ్లే విమానాలు.. పాక్ గగన తలం నుంచి కాకుండా.. మరో మార్గం ద్వారా పయనిస్తున్నాయి. ఈ విధంగా నిషేధం విధించిన కొద్ది రోజులకే ఇరు దేశాల విమానయాన సంస్థలకు బిలియన్ల డాలర్ల మేర నష్టం వాటిల్లిన సంగతి అందరికీ తెలిసిందే. ఆయా విమానాల దూరాభారం పెరగడం, అధిక సమయం ప్రయాణించడంతో పాటు విమానయాన సంస్థలకు అదనపు సిబ్బందిని ఉద్యోగాల్లోకి తీసుకోవాల్సి ఉంది. తద్వారా ఏడాదికి రూ. 6 వందల మిలియన్ల మేర ఖర్చవుతోందని అంచనా వేస్తున్నారు.

**ఒక్కటి కాదు.. అన్ని రంగాలకు దెబ్బే..**

మరోవైపు గతంలో పాక్ తో చేసుకున్న సింధు జలాల ఒప్పందాన్ని భారత్ రద్దు చేసింది. ఈ సింధు జలాలతోపాటు దాని ఉపనదుల నీటిని సైతం పాక్ లో పంటల సాగుకు వినియోగిస్తారు. ఈ నీరు ఆ దేశానికి వెళ్లక పోవడంతో.. ఆ దేశంలో పంట భూములు ఏడారిగా మారే అవకాశముంది. యుద్ధం జరిగితే.. అది కాశ్మీర్ పర్యటకంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. కాశ్మీర్ పర్యాటకంపై వేలాది కుటుంబాలు జీవనోపాధిని పొందుతున్నాయి. అవి సైతం కోల్పోయే పరిస్థితి ఏర్పడనుంది. దీంతో రాష్ట్రంలో ఆదాయం భారీగా తగ్గనుంది. ఏదీ ఏమైనా యుద్ధం జరిగితే మాత్రం.. ఆ ప్రభావం ప్రజలపై పన్నుల రూపంలో నడ్డి విరచనున్నాయన్నది ఎవరి కాదనలేని సత్యం. ఎందుకంటే.. యుద్ధంలో గెలిచినా.. ఓడినా ఆ ప్రభావం ఆ దేశ ప్రజలపై ఏదో రూపంలో ప్రభావం చూపనున్నదన్నది సుస్పష్టం.

# నేడు కేంద్ర కేబినేట్ కీలక సమావేశం

ఢిల్లీ: పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్-పాకిస్థాన్‌ల మధ్య పరిస్థితులు భగ్గుమంటున్నాయి. ప్రతిదాడి కోసం భారత్ పక్కాగా ప్రణాళికలు రెడీ చేస్తుంది. ఈ తరుణంలో మే 7న ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర కేబినేట్ సమావేశం జరగనుంది. ఆ సమావేశంలో సరిహద్దుల్లో భద్రతా పరిస్థితులతో పాటు పలు విషయాలపై చర్చించనున్నారు. ఇప్పటికే జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌తో ప్రధాని మోదీ 48 గంటల్లోనే రెండుసార్లు భేటీ అయిన విషయం తెలిసిందే. అనంతరం జరగనున్న ఈ కేబినేట్ మీటింగ్‌పై అందరిలో ఆసక్తిని కలిగిస్తుంది. ఉగ్రదాడి జరిగిన సమయం నుంచి దేశంలో పరిస్థితులు వేగంగా మారుతున్నాయి. పాక్ విషయంలో భారత్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనని ప్రపంచదేశాలు అన్నీ ఆసక్తిగా గమనిస్తున్నాయి. దేశ భద్రతపై ప్రధాని మోదీ గత కొన్ని రోజులుగా వరుస భేటీలు నిర్వహిస్తుండటంతో పాక్‌లో అలజడి రేగుతుంది. ఇలాంటి సమయంలో మరోసారి కేబినేట్ సమావేశం జరగనుంది. దాయాది దేశానికి ఎలా బుద్ధి చెప్పాలి వంటి అంశాల గురించి చర్చించనున్నారు. భారత్‌పై పాక్ వైమానిక దాడులకు దిగితే ఎలా వ్యవహరించాలి..? ప్రజలు ఆందోళనకు గురికాకుండా ఎలాంటి సూచనలు చేయాలి..? దేశంలో అత్యవసరమైన కీలకమైన కర్మాగారాలు ఎక్కడ ఉన్నాయి..? ఏదైనా ప్రమాధం జరిగితే హుటాహుటిన ప్రజల్ని తరలించే మార్గాలు ఏంటి..? వంటి అంశాలు చర్చకు



రానున్నాయి. ప్రధాని మోదీ ఇప్పటికే రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, అజిత్ ధోవల్‌తో పాటు హెూంమంత్రి అమిత్‌షాలతో వరుసగా సమావేశాలు నిర్వహించారు. ఉగ్రదాడి జరిగిన వెంటనే మోదీ నేతృత్వంలో భద్రతా వ్యవహారాల కేబినేట్ కమిటీ (సీసీఎస్) పలు సంచలన నిర్ణయాలు తీసుకుంది. దీనిలో భాగంగా సింధూజలాల ఒప్పందంపై ఆంక్షలు. దౌత్య సంబంధాల తగ్గింపు, అటారీ సరిహద్దు మూసివేత, పాక్ జాతీయుల వీసా రద్దు, గగనతలాన్ని మూసివేయడం వంటి నిర్ణయాలను భారత్ తీసుకుంది.

# పాత బంకర్లను పునరుద్ధరిస్తున్న ఇండియన్ ఆర్మీ

**న్యూఢిల్లీ:** పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరుకున్నాయి. పాక్ ఉగ్రవాదులను వెంటాడి వేటాడుతామంటూ భారత్ భీషణ ప్రతిజ్ఞ చేయడంతో యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయి. ఢిల్లీ ముంబై సహా దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్స్‌కు భారత్ సిద్ధమవుతుండగా, ఇదే సమయంలో అంతర్జాతీయ సరిహద్దుల వెంబడి దశాబ్దాల నాటి పాత బంకర్లను పునరుద్ధరించే పనులను ఇండియన్ ఆర్మీ చేపట్టింది. కంచుకోట లాంటి ఈ బంకర్లను 1965, 1971 యుద్ధ సమయాల్లో ఆర్మీ వినియోగంలోకి తెచ్చింది. ఇప్పుడు మరోసారి వాటిని పునరుద్ధరిస్తూ ఎలాంటి పరిస్థితులు ఎదురైనా ఎదుర్కొనేందుకు సిద్ధమవుతోంది.

**బంకర్లలో షెల్టర్**

జమ్మూకశ్మీర్‌లోని సరిహద్దుల వద్ద బలగాలు మరింత అప్రమత్తత పాటిస్తున్నాయి. అత్యవసర పరిస్థితి అంటూ వస్తే సరిహద్దులకు సమీపంలోనే జనవాసాలను ఖాళీ చేయించి వారిని కొత్తగా నిర్మించిన అండర్‌గ్రౌండ్ బంకర్లకు తరలించనున్నారు. సున్నిత ప్రాంతాలైన ఉరి నుంచి నౌషెరా సెక్టార్ వరకూ ప్రజలను ఆ బంకర్లకు తరలిస్తారు. ఎల్ఐసీ, అంతర్జాతీయ సరహద్దులకు సమీపంలోని ఈ బంకర్లలో నీటి సరఫరా, కనీస అవసరాలను అందుబాటులో ఉంచనున్నారు. యుద్ధం అంటూ మొదలైతే ఆ ప్రభావం మొదటగా ఎల్ఓసీ వెంబడి ప్రజలపై పడే అవకాశం ఉండటంతో ముందస్తు భద్రతా చర్యలను ఆర్మీ చేపడుతోంది.



**ఎయిర్ రైడ్ సైరన్ టెస్ట్**

కాగా, శ్రీనగర్‌లో దాల్‌లేక్ సమీపంలో ఎయిర్ రైడ్ సైరెన్ మాక్ డ్రిల్స్‌ను మంగళవారంనాడు నిర్వహించారు. హైఅలర్ట్ పరిస్థితుల్లో స్థానిక అధికారులు, భద్రతా అధికారులను అప్రమత్తం చేయడానికి లౌడ్ సైరన్ డ్రిల్స్ జరిపారు. జమ్మూకశ్మీర్‌లోని పూంచ్, రాజౌరి జిల్లాలో భద్రతను మరింత ఎక్కువ చేశారు. కీలకమైన మార్గాల్లో వాహనాల తనిఖీలను మరింత కట్టుదిట్టం చేశారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు కేంద్రం కొత్త పథకం



రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి, వారి కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న కొత్త పథకం ఉపశమనం కలిగించనుంది. దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్స పథకాన్ని ప్రకటిస్తూ కేంద్ర ప్రభుత్వం మంగళవారం నోటిఫికేషన్ జారీ చేసింది. రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం ఈ పథకం కింద బాధితుడు ప్రమాదం జరిగిన తేదీ నుంచి ఏడు రోజుల వరకు ఏదైనా గుర్తింపు పొందిన ఆసుపత్రిలో గరిష్ఠంగా రూ.1.5 లక్షల వరకు నగదు రహిత చికిత్స పొందవచ్చు. ఈ పథకం ఎప్పటి నుంచి మే 5, 2025 సోమవారం నుంచే అమల్లోకి వచ్చినట్టు నోటిఫికేషన్‌లో పేర్కొంది. ఈ పథకానికి 'క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్ ఆఫ్ రోడ్ యాక్సిడెంట్ విక్టిమ్స్ స్కీం-2025' గా కేంద్ర ప్రభుత్వం నామకరణం చేసింది. రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం, ఎవరైనా మోటారు వాహనం వల్ల రోడ్డు ప్రమాదానికి గురైతే, ఈ పథకం కింద దేశంలోని ఏ ప్రాంతంలోనైనా వారికి ఉచిత చికిత్స లభిస్తుంది . ప్రమాద బాధితుడు ప్రభుత్వ లేదా నియమిత ఆసుపత్రులలో ఉచితంగా చికిత్స పొందవచ్చు. డబ్బు చెల్లించాల్సిన అవసరం లేదు. ఈ పథకం కింద, బాధితుడికి ప్రమాదం జరిగిన తేదీ నుంచి తదుపరి ఏడు రోజుల వరకూ గరిష్ఠంగా రూ. 1,50,000 వరకు ఉచిత చికిత్స అందుతుంది. ప్రభుత్వం "నియమించిన" ఆసుపత్రులలో మాత్రమే ఈ సౌకర్యం పూర్తిగా వర్తిస్తుంది. ఒక నివేదిక ప్రకారం, ఈ పథకాన్ని అమలు చేయడానికి జాతీయ ఆరోగ్య అథారిటీ రాష్ట్ర పోలీసులు, ఆసుపత్రులు, రాష్ట్ర ఆరోగ్య సంస్థతో కలిసి పనిచేస్తుంది. భారతదేశంలో ప్రతి సంవత్సరం దాదాపు 5 లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారు. దాదాపు 4 లక్షల మంది తీవ్రంగా గాయపడుతున్నారు. అధికారిక గణాంకాల ప్రకారం, రోడ్డు ప్రమాదాల వల్ల ఎక్కువగా నష్టపోతోంది ద్విచక్ర వాహనదారులు, పాదచారులే.

## అందుకే కశ్మీరీ ట్రిప్‌ను ప్రధాని మోదీ రద్దు చేసుకున్నారు



**రాంచీ:** కశ్మీర్‌లో ఉగ్రవాదులు దాడులు చేసే అవకాశం ఉన్నట్లు ఇంటెలిజెన్స్ శాఖ నివేదిక ఇవ్వడం వల్లే ప్రధాని మోదీ తన పర్యటనను రద్దు చేసుకున్నట్లు కాంగ్రెస పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే తెలిపారు. రాంచీలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పెహల్గామ్ దాడి ఘటనలో ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, దానికి ప్రభుత్వానిది బాధ్యత కాదా అని ఆయన ప్రశ్నించారు. ఇంటెలిజెన్స్ వైఫలం జరిగినట్లు ప్రభుత్వం అంగీకరిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ బాధ్యత తీసుకోలేమా అని ఆయన అడిగారు. ఉగ్రదాడులు జరిగే ప్రమాదం ఉందని ఇంటెలిజెన్స్ సమాచారం ఇచ్చినా, పెహల్గామ్‌లో కేంద్ర ప్రభుత్వం ఎందుకు అదనపు భద్రతను పెంచలేదని ఖర్గే ప్రశ్నించారు. కానీ పెహల్గామ్ ఘటన నేపథ్యంలో ప్రభుత్వానికి అండగా కాంగ్రెస్ పార్టీ మద్దతు ఉంటుందన్నారు. పార్టీ కన్నా ముందు దేశం నిలుస్తుందన్నారు. రాజకీయ విభజనల కన్నా.. జాతి ఐక్యత కీలకమని అంగీకరించారు.

## సీఎం మమతా బెనర్జీ వేప మొద్దుల్ని దొంగలించారా?



**కోల్‌కతా:** ఆలయంలో విగ్రహం కోసం ఒడిశా నుంచి సీఎం మమతా బెనర్జీ వేప మొద్దుల్ని దొంగలించారా? అంటే అవుననే అంటున్నారు ఒడిశా బీజేపీ నేతలు పశ్చిమ బెంగాల్ దిఘూలో జగన్నాథుడి పాలరాతి విగ్రహం ప్రతిష్ఠాపన జరిగింది. ఈ ఆలయంలో విగ్రహం కోసం ఒడిశా నుంచి మమతా వేప మొద్దులు దొంగిలించదని ఒడిశా బీజేపీ నేతలు మమతా బెనర్జీపై ఆరోపణలు చేశారు. అయితే, ఆ ఆరోపణల్ని దీదీ ఖండించారు. బీజేపీ నేతలు చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నా ఇంట్లోనే నాలుగు వేప చెట్లు ఉన్నాయి. దొంగిలించాల్సిన పనిలేదని వ్యాఖ్యానించారు. బెంగాల్‌లో జగన్నాథ స్వామిని పూజించడం నేరమా? అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా మమతా బెనర్జీ, ఒడిశా బీజేపీ పాలనలో పశ్చిమ బెంగాల్ వలసకూలీలపై దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు.

## వరల్డ్ బెస్ట్ ఇండియన్ మద్యం బ్రాండ్.. ఫుల్లు రూ. 2వేలే!

భారతీయులు స్వభావ సిద్ధంగా బలమైన, గాఢమైన రుచులను రంగులను ఇష్టపడతారు అందుకేనేమో మన దేశంలో మద్యం వినియోగంలో విస్కీ, బ్రాండీ, రమ్, బీర్ లకే ఎక్కువ డిమాండ్. అయితే విస్కీ, బ్రాందీ, రమ్‌లకు బ్రిటిష్ పాలన నాటి నుంచే ఆదరణ బాగా ఉంది. ముఖ్యంగా విస్కీఎప్పటి నుంచో మద్యం ప్రియులకు ప్రధాన ఎంపికగా నిలిచింది. రమ్ బ్రాందీ విస్కీలు అందరికీ అందుబాటు ధరలలో సులభంగా లభించే మద్యం రకాలుగా మారాయి. వోడ్కా కూడా ఇటీవలి కాలంలో పుంజుకుంటుండగా. వీటన్నింటి తర్వాత స్థానం వైన్‌కు దక్కింది. అయితే మన దేశంలోని మద్యపాన ప్రియుల్లో అనేకమంది దాదాపుగా మర్చిపోయిన ఒక మద్యం వెరైటీ ఒకటి ఉంది అది జిన్. లైట్ కలర్‌లో, సున్నితమైన రుచులతో ఉండటంతో, భారతీయ అభి'రుచుల'ను అది అంతగా సంతృప్తి పరచలేకపోయింది. అంతేకాకుండా జిన్ గురించి ప్రచారం కూడా తక్కువే. అందుకే చాలా మందిలో జిన్ ను ఎలా తాగాలో, ఏ కాక్‌టెయిల్స్‌లో ఉపయోగించాలో అవగాహన లేకపోయింది. దాంతో పెద్దగా ఎవరూ పట్టించుకోని రకంగా జిన్ మిగిలిపోయింది. అయితే ఇప్పుడిప్పుడే విస్తరిస్తున్న గ్లోబల్ కాక్‌టెయిల్ కల్చర్ జిన్ వినియోగానికి ఊపునిస్తోంది. తరచుగా కాక్‌టెయిల్స్‌లో కలుపుకుని జిన్‌ను సేవించడం ఓ ప్రత్యేకమైన వెస్ట్రన్ డ్రింకింగ్ కల్చర్. ఇలాంటి శైలి ఇప్పుడ మను నగరాల్లో మాత్రమే క్రమంగా అభివృద్ధి చెందుతోంది. గ్రేటర్ దాన్, హాపుసా వంటి భారతీయ క్రాఫ్ట్ జిన్‌ల ఆవిర్భావంతో, నగరాల్లో యువత, ప్రయోగాలకు వెరవని ఆల్కహాల్ ప్రియుల వల్ల జిన్ కు ఆదరణ పెరుగుతోంది.

# దేవదాయ లో పోస్టుల భర్తీకి గ్రీన్‌సిగ్నల్

-మొదటిపేజీ తరువాయి

**అన్నప్రసాదం రుచిగా, నాణ్యతగా..**

రాష్ట్రంలో అవకాశం ఉన్న ప్రతి ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించాలని సీఎం సమీక్షా సమావేశం సందర్భంగా అధికారులకు చెప్పారు. రాష్ట్రంలో 23 ప్రధాన ఆలయాలు ఉండగా వీటిలో శ్రీశైలం, శ్రీకాళహస్తి, కాణిపాకం, బెజవాడ కనకదుర్గమ్మ, అన్నవరం, ద్వారకా తిరుమల, సింహాచలం ఆలయాల్లో మాత్రమే నిత్యాన్నదానం జరుగుతోంది. మిగిలిన 16 ఆలయాల్లో కూడా భక్తులకు నిత్యాన్నదాన కార్యక్రమం అమలు చేయాలని సీఎం ఆదేశించారు. అన్నప్రసాదం రుచి, నాణ్యత, పరిశుభ్రత ఉండేలా, భక్తులకు పవిత్ర భావన కలిగేలా అందించాలన్నారు. ఇందుకోసం వలంటరీగా వచ్చే వారి సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అన్నప్రసాద కార్యక్రమానికి ఆదాయం సరిపోని ఆలయాలకు 7 ప్రధాన ఆలయాల నుంచి నిధులు సమకూర్చేలా చూడాలన్నారు. 'తిరుమల వెంగమాంబ అన్నప్రసాదం తరహాలో ప్రమాణాలు పాటించాలి' అని సూచించారు. అలాగే ప్రసాదాల నాణ్యతపైనా దృష్టి పెట్టాలని, ఆయా ఆలయాల ప్రసాదాల విశిష్టత కొనసాగేలా చూడాలని, నాణ్యతా పరీక్షలను ఎప్పటికప్పుడు నిర్వహించాలని సీఎం స్పష్టం చేశారు.

**టెంపుల్ టూరిజానికి ప్రణాళికలు**

రాష్ట్రంలోని అన్ని ఆలయాలను దశలవారీగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. మొదటి దశలో 23 ఆలయాలకు సంబంధించి మాస్టర్ ప్లాన్ రూపొందించాలని సూచించారు. ఈ మాస్టర్ ప్లాన్ ఆగమ శాస్త్రానికి అనుగుణంగా ఉండాలని, టెంపుల్ టూరిజానికి గ్రోత్ ఇంజన్ అయ్యేలా చూడాలని నిర్దేశించారు. దేవాలయ భూములు ఆక్రమణకు గురికాకుండా, ఆస్తులను పరిరక్షించేలా, వాణిజ్య సంస్థలకు లీజుకు ఇచ్చేందుకు ఒక కమిటీ వేసి సమగ్ర విధానాన్ని తీసుకురావాలన్నారు. దీంతో వచ్చే ఆదాయాన్ని తిరిగి ఆలయాల అభివృద్ధికి వినియోగించాలన్నారు. ఈ క్రమంలో ఎక్కడా భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా చూడాలని, దేవదాయ భూములను హోటళ్లకు లీజుకు ఇచ్చినప్పుడు అక్కడ శాకాహారం మాత్రమే అందించేలా అనుమతి ఇవ్వాలని స్పష్టం చేశారు. 'బాలాజీ ఆలయ నిర్మాణ నిధి ఏర్పాటు చేసి రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఒక కొత్త ఆలయం నిర్మాణం చేపట్టాలి. ఆలయాలను నిర్మించి, నిర్వహణను విస్మరించొద్దు. ఆలయ కమిటీలను ఏర్పాటు చేయడం ద్వారా నిత్యం దూపదీప నైవేద్యాలు అందేలా చూడాలి. దేవాలయాలపై దాడులు చేస్తే కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలి' అని నిర్దేశించారు.



6సీ కేటగిరి కింద నోటిఫైడ్ అయిన 24,538 ఆలయాల్లోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.


**తిరుపతి స్థాయిలో శ్రీశైల క్షేత్ర అభివృద్ధి**

రాష్ట్రంలో ద్వాదశ జ్యోతిర్లింగం, అష్టాదశ శక్తిపీఠం రెండూ కొలువైన ఒకే ఒక్క క్షేత్రం శ్రీశైలమని, తిరుపతి స్థాయిలో శ్రీశైల క్షేత్రాన్ని అభివృద్ధి చేసేందుకు ఆస్కారం ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. శ్రీశైలంలో దేవదాయ శాఖ భూములు పరిమితంగా ఉన్నందున ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రైవేటు సంస్థలు, వ్యక్తులకు భూములు కేటాయింపులో ఆచితూచి వ్యవహరించాలని స్పష్టం చేశారు. శ్రీశైలంలో వసతి గృహాలను ప్రభుత్వమే నిర్మించేలా చూడాలని చెప్పారు. అన్ని ఆలయాల్లో పచ్చదనం పెంచేందుకు చర్యలు తీసుకున్నామని అధికారులు వివరించారు. 6ఏ కేటగిరి ఆలయాల్లో ఇప్పటికే 19 వేల మొక్కలు నాటామని, అటవీ శాఖ సమన్వయంతో మిగిలిన ఆలయాల్లో పచ్చదనం పెంపొందించే కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఆలయాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇచ్చేలా సెంట్రలైజ్డ్ శానిటేషన్ టెండర్లు పిలిచామన్నారు. 175 ఆలయాల్లో ఆన్‌లైన్ దర్శనం, సేవ, వసతి, ఈ -హుండీ వంటివి తీసుకువచ్చామన్నారు. రూ.7 కోట్ల ఆదాయం కన్నా ఎక్కువ వచ్చే 22 ఆలయాల్లో వాట్సాప్ గవర్నెన్స్ సేవలు ప్రవేశపెట్టామని వివరించారు. కృష్ణా, గోదావరి హారతులు ప్రతినిత్యం కొనసాగిస్తున్నామన్నారు. రాష్ట్రంలో మొత్తం నోటిఫైడ్ ఆలయాలకు ఏడాదికి రూ.1,300 కోట్లకు పైగా ఆదాయం వస్తోందని, అందులో రూ.850 కోట్లు టాప్ 7 ఆలయాల నుంచి సమకూరుతోందన్నారు. రూ.5 లక్షల కన్నా ఎక్కువ ఆదాయం వచ్చే ఆలయాల నుంచి 9 శాతం మొత్తాన్ని కామన్ గుడ్ ఫండ్ కింద జమ చేస్తున్నామన్నారు. 2024-25లో సీజీఎఫకు రూ.149 కోట్లు రాగా, రాష్ట్రంలో వివిధ ఆలయాల్లో రూ.111 కోట్లతో 48 ముఖ్యమైన పనులు జరుగుతున్నాయని అధికారులు సీఎంకు వివరించారు.

**సీఎం నిర్ణయంపై నిరుద్యోగుల హర్షం**

దేవదాయ శాఖలో ఖాళీల భర్తీకి సీఎం గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పోస్టుల భర్తీకి త్వరిగతిన నోటిఫికేషన్ ఇవ్వాలని వారు కోరుతున్నారు.దేవదాయ శాఖలో కీలకమైన డిప్యూటీ కమిషనర్ పోస్టులు ఏపీపీఎస్సీ ద్వారా భర్తీ చేసి దాదాపు 29 ఏళ్లు అయింది. 1996లో చంద్రబాబు తొలు త ముఖ్యమంత్రి అయినప్పుడు రెండు డీసీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చారు. అప్పటి నుంచి మళ్లీ ఇప్పుడే డీసీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చేందుకు సీఎం ఆంగీకరించారు.

# గాలికి ఏడేళ్ల జైలు



-మొదటిపేజీ తరువాయి

రూ.884 కోట్ల నష్టం వాటిల్లినట్టు సీబీఐ తన దర్యాప్తులో తేల్చింది.మంగళవారం వెలువడిన తీర్పులో ఏ1 బి.వి.శ్రీనివాస్ రెడ్డి(గాలి బావమరిది), ఏ2 గాలి జనార్దన్‌రెడ్డి, ఏ3 అప్పటి గనుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వీడీ రాజగోపాల్, ఏ4 ఓబుళాపురం మైనింగ్ కంపెనీ, ఏ7 మెహఫుజ్ అలీ ఖాన్ (గాలి వ్యక్తిగత సహాయకుడు)లను దోషులుగా నిర్ధారించి, నలుగురికి ఏడేళ్ల జైలు శిక్ష విధించారు. ఎనిమిదవ నిందితుడిగా ఉన్న మాజీ ఐఏఎస్ అధికారి కృపానందం, తొమ్మిదో నిందితురాలిగా ఉన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అప్పటి గనుల మంత్రి, ప్రస్తుత తెలంగాణ ఎమ్మెల్యే పటోళ్ల సబితా ఇంద్రారెడ్డిని కోర్టు నిర్దోషులుగా ప్రకటించింది. కేసు విచారణ సమయంలో ఏ5 ఆర్.లింగారెడ్డి మృతి చెందారు. ఏ6గా ఉన్న సీనియర్ ఐఏఎస్ అధికారి వై.శ్రీలక్ష్మి హైకోర్టులో క్వాష్ పిటిషన్ ద్వారా 2022లో ఈ కేసు నుంచి విముక్తి పొందారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా 219 మంది సాక్షులను విచారించారు. 3,336 పత్రాలను సాక్ష్యంగా కోర్టుకు సమర్పించారు. జనార్దన్‌రెడ్డిని సీబీఐ 2011 సెప్టెంబరు 5న అరెస్టు చేసింది. దాదాపు మూడున్నరేళ్లు జైల్లో గడిపిన తర్వాత సుప్రీంకోర్టు బెయిలుతో బయటకు వచ్చారు. తీర్పు వెలువరించే క్రమంలో భాగంగా న్యాయస్థానం తొలుత కృపానందం, సబితా ఇంద్రారెడ్డిలను నిర్దోషులుగా ప్రకటించింది. ఆ వెంటనే సబిత కోర్టు హాల్ నుంచి బయటకు వచ్చిన కుమారుడు కార్తీక్‌రెడ్డిని ఆలింగనం చేసుకొని తనని నిర్దోషిగా ప్రకటించిన విషయం చెప్పారు. ఆ తర్వాత న్యాయస్థానం నిందితుల వరుస క్రమంలో పిలుస్తూ, దోషులుగా ప్రకటిస్తూ శిక్షను ఖరారు చేసింది. గాలి జనార్దన్‌రెడ్డికి శిక్ష విధించడానికి ముందు కోర్టుకు ఏమైన చెప్పాలనుకుంటున్నారా? అని జడ్జి ప్రశ్నించారు. తనకు శిక్ష తగ్గించాలని గాలి ప్రాధేయపడ్డారు. మాజీ మంత్రిగా, ఒక ప్రజాప్రతినిధిగా ప్రజలకు సుదీర్ఘ కాలంగా సేవ చేస్తున్నానని, స్వచ్ఛంద సంస్థల ద్వారా కూడా పలు సామాజిక సహాయ కార్యక్రమాలను చేస్తున్నందున శిక్ష తగ్గించాలని కోరారు. తాను చేస్తున్న ప్రజాసేవను గుర్తించి గత శాసనసభ ఎన్నికల్లో కర్ణాటకలోని గంగావతి, బళ్లారి నియోజకవర్గ ప్రజలు అఖండ మెజారిటీతో గెలిపించారని గాలి జనార్దన్‌రెడ్డి కోర్టు దృష్టికి తెచ్చారు. ఈ కేసులో ఇప్పటికే సుమారు నాలుగేళ్ల పాటు జైలు శిక్ష అనుభవించినందున, తన వయసును కూడా దృష్టిలో పెట్టుకొని శిక్ష తగ్గించాలని కోరారు. ఈ కేసులో ఆరోపణలు రుజువైనందున మీకు యావజ్జీవ శిక్ష ఎందుకు విధించకూడదని న్యాయమూర్తి ప్రశ్నించారు. దాంతో గాలి మౌనం వహించారు. గాలికి శిక్ష ఖరారు కాగానే కోర్టు హాల్‌లోని అతడి కుమార్తె బ్రాహ్మణిరెడ్డి కన్నీటిపర్యంతమయ్యారు. గాలితో సహా నలుగురు ముద్దాయిలను పోలీసులు చంచల్‌గూడ జైలుకు తరలించారు.

**హైకోర్టుకు గాలి**

సీబీఐ కోర్టు తీర్పును బుధవారం హైకోర్టులో సవాల్ చేయనున్నట్లు గాలి జనార్దన్‌రెడ్డి తరఫున న్యాయవాదులు తెలిపారు. ఈ నెల 17వ తేదీన గాలి కుమారుడు కిరీటిరెడ్డి వివాహం ఉండటంతో ఆయనకు బెయిల్ మంజూరు చేయాలని న్యాయస్థానాన్ని కోరనున్నామని న్యాయవాది జితేందర్‌రెడ్డి చెప్పారు. గాలి అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్నారని, బెయిల్ పిటిషన్లో ఈ విషయాన్ని కూడా ప్రస్తావిస్తామని వెల్లడించారు.

**గాలిపై అనర్హత వేటు**

రెండేళ్లకు మించి గాలి జనార్దన్‌రెడ్డికి జైలుశిక్ష పడడంతో అతడి ఎమ్మెల్యే పదవికి గండం ఏర్పడింది. ఏడేళ్లు జైలు శిక్ష పడడంతో అతడిపై అనర్హత వేటు పడే అవకాశముందని తెలుస్తోంది. ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం ఏదైనా కేసులో రెండేళ్ల కంటే ఎక్కువ శిక్ష పడితే ప్రజాప్రతినిధులపై అనర్హత వేటు పడుతుంది

# యుద్ధ సన్నద్ధతకు సైరన్

**కేంద్ర హోం శాఖ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా 244 జిల్లాల్లో మాక్ డ్రిల్ నిర్వహణకు రంగం సిద్ధం**

**తెలుగు రాష్ట్రాల్లో హైదరాబాద్, విశాఖ, బాపట్లలో!**

**ఎయిర్ రైడ్ సైరన్లు, క్రాష్ బ్లాకవుట్లు, పౌర శిక్షణ,తరలింపు చర్యలతో.. ప్రజల్లో అవగాహన పెంపు**

**యుద్ధం వస్తే ఎలా వ్యవహరించాలో నేర్పే ప్రక్రియ**

**1971 తర్వాత మాక్ డ్రిల్ నిర్వహించడం ఇదే!**

**న్యూఢిల్లీ**

పహల్గాం ఉగ్రదాడి అనంతరం పాక్‌తో పెరుగుతున్న ఉద్రిక్తత ల నేపథ్యంలో.. కేంద్ర ఆదేశాల మేరకు బుధవారం దేశవ్యాప్తంగా పౌరుల భద్రత సన్నద్ధతను పరీక్షించే మాక్‌డ్రిల్స్ నిర్వహణకు రంగం సిద్ధమైంది. యుద్ధమంటూ మొదలైతే.. 33 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో.. దాడులకు గురయ్యే ప్రమాదం ఉన్న 244 జిల్లాల్లోని అత్యంత సున్నితమైన 259 ప్రాంతాల్లో వీటిని నిర్వహించనున్నారు. వాటిలో.. తెలంగాణలో హైదరాబాద్, ఏపీలో విశాఖ, బాపట్ల ఉన్నాయి. కేంద్ర హోం శాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ నేతృత్వంలో.. ఈ మాక్ డ్రిల్ నిర్వహణకు సంబంధించి మంగళవారం అత్యున్నతస్థాయి సమావేశం జరిగింది. అత్యంత కీలకస్థానాల్లో విధులు నిర్వహిస్తున్న పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ఈ భేటీలో పాల్గొని చర్చించారు. 1971లో పాకిస్థాన్‌తో యుద్ధం జరిగేటప్పుడు దేశంలో ఇలాగే మాక్ డ్రిల్ నిర్వహించారు. మళ్లీ 50 ఏళ్ల తర్వాత.. ఇప్పుడు అలాంటి కసరత్తే జరగనుంది. ఇంతకీ ఏమిటీ మాక్ డ్రిల్? ప్రభుత్వం వీటిని ఎందుకు నిర్వహిస్తోంది? అందులో పౌరుల పాత్ర ఏమిటి? అంటే.. యుద్ధ సమయంలో ప్రజలు, రక్షణ, విపత్తు స్పందన, ప్రభుత్వ సిబ్బంది ఎలా వ్యవహరించాలో శిక్షణ ఇవ్వడం ఇలా మాక్ డ్రిల్ నిర్వహిస్తారు. అందులో భాగంగా పలు చర్యలు చేపడతారు. అవేంటంటే..

ఎయిర్ రైడ్ సైరన్లు: వైమానిక దాడులు జరిగే ప్రమాదం ఉన్నప్పుడు ప్రజలను అప్రమత్తం చేసే సైరన్లు. ఆ సైరన్ మోగిందంటే ముప్పు ముంచుకొస్తున్నట్టే. ప్రజలు వెంటనే సురక్షిత ప్రదేశాల్లో తలదాచుకోవాలి. ఇంట్లోనే ఉండాలి.

క్రాష్ బ్లాకవుట్స్: యుద్ధ సమయాల్లో రాత్రి వేళల్లో వైమానిక దాడులు జరగకుండా.. విద్యుద్దీపాలన్నీ ఆర్పేసి కారుచీకట్లు కమ్ముకునేలా చేయడం. 1971లో జరిగిన బంగ్లాదేశ్ విమోచన యుద్ధంలో ఈ వ్యూహాన్ని విస్తృతంగా వినియోగించారు.

**కేమోఫ్లేజ్ మెజర్స్:** పాకిస్థాన్‌తో 1971లో యుద్ధం జరిగిన సమయంలో.. శత్రువుల విమానాలు మన తాజ్‌మహల్‌పై దాడులు చేయకుండా దాన్ని జనపనార తాళ్లతో కప్పి ఉంచారు. అలా కీలక, చారిత్రక కట్టడాలను, సైనిక కేంద్రాలు, సమాచార టవర్లు, విద్యుత్ కేంద్రాల వంటివాటిని శత్రువుల కంటపడకుండా చేసి, వాటిని కాపాడుకునే ప్రక్రియ ఇది.

తరలింపు చర్యలు: ఇది అందరికీ తెలిసిందే. వరదలు వచ్చినప్పుడు ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్టుగా.. యుద్ధ సమయంలో పౌరులను హైరిస్క్ జోన్ల నుంచి సేఫ్ జోన్లకు తరలిస్తారు.

పౌర శిక్షణ: యుద్ధ సమయాల్లో ఎలా ప్రవర్తించాలో పౌరులకు శిక్షణ ఇస్తారు. ఇందుకోసం పాఠశాలు, కార్యాలయాలు, కమ్యూనిటీ సెంటర్లలో వర్క్‌షాపలు నిర్వహిస్తారు. వారు ఉన్న చోట దాడి జరిగినప్పుడు తలభాగాన్ని ఎలా కాపాడుకుంటూ నేలపై కూర్చుండిపోవాలి, సమీపంలోని ప్రభుత్వ షెల్టర్లను ఎలా గుర్తించాలి?, ప్రాథమిక చికిత్స ఎలా చేయాలి? ఎలాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా ఒత్తిడికి, భయాందోళనలకు గురికాకుండా ఎలా ఉండాలి వంటి అంశాలను ఆ వర్క్‌షాపుల్లో బోధిస్తారు.

ఇలా మాక్ డ్రిల్ నిర్వహించడం వల్ల.. నిజంగా యుద్ధం వచ్చినప్పుడు ఎలా ప్రవర్తించాలో, ప్రాణాలు కాపాడుకోవాలో ప్రజలకు తెలుస్తుంది. ఈ శిక్షణతో గందరగోళానికి గురి కాకుండా, క్రమశిక్షణతో మెలగడం అలవడుతుంది. అదే సమయంలో అటు ప్రభుత్వ విభాగాలకు కూడా ఎక్కడెక్కడ ఏయే లోపాలున్నాయో తెలుసుకుని వాటిని సరిదిద్దుకునే వీలు కలుగుతుంది. ఎయిర్ రైడ్ వార్నింగ్ సిస్టమ్స్ (శత్రు దాడుల గురించి హెచ్చరించే వ్యవస్థలు) ఎంత సమర్థంగా పనిచేస్తున్నాయి? కంట్రోల్ రూములు, షాడో కంట్రోల్ రూముల పనితీరు ఎలా ఉంది? వంటి అంశాలపై ఒక స్పష్టత వస్తుంది. అందుకే కేంద్ర ప్రభుత్వం 'సివిల్ డిఫెన్స్ రూల్స్, 1968' ప్రకారం ఈ మాక్ డ్రిల్ నిర్వహణకు ఆదేశాలు జారీచేసింది. బుధవారం మాక్ డ్రిల్ నిర్వహించిన రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు.. తాము గమనించిన లోపాలు, వాటిని సరిదిద్దుకోవడానికి అవసరమైన సూచనలు, సిఫారసులతో కేంద్ర ప్రభుత్వానికి 'యాక్షన్ టేకెన్ రిపోర్టు'లు సమర్పిస్తాయి.

**కొన్నిచోట్ల మంగళవారమే..**

దేశవ్యాప్తంగా 244 జిల్లాల్లో బుధవారం మాక్‌డ్రిల్స్ నిర్వహించాలని కేంద్రం ఆదేశించగా.. ముందు జాగ్రత్త చర్యగా కొన్ని రాష్ట్రాలు మంగళవారమే ఆ ప్రక్రియ చేపట్టి పౌరులను అప్రమత్తం చేశాయి. ఉదాహరణకు.. పంజాబ్‌లో ఇండో-పాక్ సరిహద్దుకు అత్యంత సమీపంగా ఉండే ఫిరోజ్‌పూర్ కంటోన్మెంట్‌లో ఆదివారం సాయంత్రమే 30 నిమిషాల బ్లాకవుట్ డ్రిల్ (విద్యుద్దీపాల ఆర్పివేత) నిర్వహించారు. మాక్ డ్రిల్ సమయంలో అధికారులకు ప్రజల సహకారం తప్పనిసరిగా ఉండాలి. అధికారుల సూచనలను తూచాతప్పకుండా పాటించాలి. వదంతులను నమ్మకూడదు. ప్రభుత్వం అధికారికంగా విడుదల చేసే సమాచారాన్ని

## మే 7 నుంచి కొత్త రేషన్‌కార్డులకు దరఖాస్తుల స్వీకరణ

**అమరావతి:** రాష్ట్రంలో మే 7నుంచి కొత్త రేషన్‌కార్డుల జారీకి దరఖాస్తులు స్వీకరిస్తామని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. కొత్త కార్డులు జారీ, రేషన్‌కార్డు స్ప్లిట్, కొత్త సభ్యుల చేరిక, చిరునామా మార్పులు చేసేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు రేషన్‌కార్డుల్లో మార్పుల కోసం 3.28లక్షల దరఖాస్తులు వచ్చాయన్నారు. క్యూఆర్ కోడ్‌తో కూడిన స్మార్ట్ రేషన్‌కార్డును జారీ చేస్తామని చెప్పారు. ఇందులో కుటుంబసభ్యుల పేర్లు చక్కగా కనిపించేలా ఉంటుందన్నారు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే గడిచిన ఆరు నెలలుగా తీసుకున్న రేషన్ వివరాలు కనిపిస్తాయని చెప్పారు. "దేశంలో ఎక్కడైనా రేషన్ తీసుకునేలా ఈ కార్డు వెసులుబాటు కల్పిస్తుంది. నెలరోజులపాటు ఈ రేషన్ కార్డు దరఖాస్తుల స్వీకరణ ఉంటుంది. గ్రామ, వార్డు సచివాలయాలకు వెళ్లి పౌరులు తమ వివరాలు తెలుసుకోవచ్చు. జూన్ నుంచే స్మార్ట్ కార్డులు జారీ అవుతాయి. ప్రస్తుతం 95 శాతం మేర ఈ కేవైసీ పూర్తి అయింది. ఈకేవైసీ పూర్తి అయిన వారు కొత్తగా దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఈ నెల 12 నుంచి దరఖాస్తులు స్వీకరిస్తాం"అని తెలిపారు. అకాల వర్షంతో నష్టపోయిన రైతులందరికీ పంట నష్ట పరిహారం అందజేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు 1.50 కోట్ల మందికి దీపం పథకం ద్వారా లబ్ధి కలిగిందన్నారు. పాఠశాలలకు 25 కేజీల ఫైన్ క్వాలిటీ రైస్ ఈ ఏడాది నుంచి సరఫరా చేయబోతున్నామని వెల్లడించారు.

## పోలవరం ప్రాజెక్టు పూర్తితో నదుల అనుసంధానంకు శ్రీకారం



-మొదటిపేజీ తరువాయి

కల్లా పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేయాల్సి ఉంది. అందువల్ల మీరంతా సహకరించి లక్ష్యాన్ని కంటే ముందుగా పూర్తయ్యేటట్లు ప్రయత్నించాలని కోరారు. ఎగువ కాఫర్ డ్యామ్ బలోపేతం చేసేలా నిర్మిస్తున్న బట్రస్ డ్యామ్, గ్యాప్-2 డి వాల్ పనులను మంత్రి నిమ్మల పరిశీలించారు. ప్యానల్ అఫ్ ఎక్స్పర్ట్స్ టీం తో మాట్లాడి సాంకేతిక వివరాలు తెలుసుకు న్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పోలవరం ప్రాజెక్ట్ కు మొదటి ప్రాధాన్యత ఇస్తున్న అంశాన్ని మంత్రి వారి దృష్టికి తీసుకువచ్చా రు. ప్రమాణస్వీకారం చేసిన వెంటనే పోలవరం ప్రాజెక్ట్ ను సందర్శించిన విషయాన్ని వారికి గుర్తు చేశారు. అలాగే అధికారంలోకి వచ్చిన ఈ పది నెలల కాలంలో మూడుసార్లు పోలవరం ప్రాజెక్టుని ఆయన సందర్శించారన్నారు. అంతేకాకుండా పనుల షెడ్యూల్ ని నిర్ణయించి ప్రతి 15 రోజులకు ఓసారి సచివాలయంలో సమీక్షిస్తున్నారన్నారు.
అందువల్లనే పోలవరం ప్రాజెక్టు పనులు పరుగులు పెడుతున్నాయని చెప్పారు.
రాష్ట్ర అభివృద్ధి, పోలవరం ప్రాజెక్ట్ పైనే ఆధారపడి ఉందన్న అంశాన్ని మంత్రి వారికి విశదీకరించారు. అందులో భాగంగా పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి ఐతే, గోదావరి జలాలు కరువు ప్రాంతాలైన ఉత్తరాంధ్ర, రాయలసీమ కు తరలించడం సాధ్యం అవుతుందన్నారు. ఇప్పటికే గ్యాప్-2 లో డి వాల్ నిర్మాణం పనులు, ఎగువకాఫర్ డ్యామ్ బలోపేతం చేయడానికి వీలుగా నిర్మిస్తున్న బట్రస్ డ్యామ్ పనులు వేగంగా జరుగుతున్నా యన్నారు. గ్యాప్ -1, గ్యాప్ -2,తో పాటు మిగిలిన పనులకు సంబందించిన డిజైన్స్ కు, త్వరిత గతిన అనుమతులు ఇస్తే, అనుకున్న సమయానికి ప్రాజెక్ట్ పనులు పూర్తి చేయగలుగుతాం అని నిపుణులను మంత్రి నిమ్మల కోరారు. ప్యానల్ అఫ్ ఎక్స్పర్ట్స్ కమిటీ, సిడబ్ల్యూసి, పిపిఎ, ఆఫ్రి, మరియు ఏజెన్సీ లు సమన్వయం తో పని చేస్తూ లక్ష్యానికి ముందే పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేయాలని మంత్రి రామానాయుడు సూచించారు.

## అవకతవకలకు పాల్పడితే కాంట్రాక్టర్‌లపై కఠిన చర్యలు




-మొదటిపేజీ తరువాయి

చెప్పబడే కార్మికులను గత ప్రభుత్వం తీవ్రంగా మోసం చేయడంతో పని లేక రోడ్డున పడిన పరిస్థితులు కూడా ఉన్నాయని మంత్రి అన్నారు. ముఖ్యంగా గత సీఎం జగన్మోహన్ రెడ్డి అన్ని రంగాల్లో కార్మికులను అణచివేతకు గురిచేశారని చెప్పారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పుడిప్పుడే కార్మికుల జీవనస్థితిగతులు మెరుగుపడు తున్నాయని చెప్పారు. ప్రధానంగా భవన నిర్మాణ కార్మికులు ఉచిత ఇసుకతో ప్రతిరోజు ఉపాధి పొందుతూ రెట్టింపు ఆనందంతో ఉన్నారనిచెప్పారు. ఇక అధికారులు ప్రభుత్వం కార్మికుల కోసం అందజేస్తున్న ప్రతి పథకాలపై కార్మికులకు అవగాహన పెంచాలన్నారు. చంద్రన్న బీమాలో ప్రతి కార్మికుడు నమోదయ్యేలా చూడాలన్నారు. అదేవిధంగా లేబర్ డిపార్ట్మెంట్ ద్వారా ప్రభుత్వం తీసుకువచ్చినా అనేక ఆధునిక విధానాలపై అధికారులు కార్మికులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ-శ్రమ్ పోర్టల్ లో కార్మికులను నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. ఏపీ హోల్డర్స్ మరియు ఈ శ్రాం హోల్డర్స్ సంఖ్యను పెంచాలని అధికారులని ఆదేశించారు. ప్రతి జిల్లా కేంద్రంలో ఈఎస్ఐ డిస్పెన్సరీలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అధికారులకు మంత్రి స్పష్టం చేశారు.లేబర్ డిపార్ట్‌మెంట్ మొబైల్ యాప్ ద్వారా ప్రజలు సేవలను మరింత సులభంగా పొందే అవకాశం ఉందని యాప్ పై ప్రజలకు పూర్తిస్తాయి అవగాహన పెంచలన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్" లక్ష్యంతో వాట్సాప్ గవర్నెన్స్, టూల్స్,గ్రీవెన్స్ మేనేజ్‌మెంట్ వంటి ఫీచర్లను యాప్‌లో అనుసంధానం చేసిన ఈ ఆధునిక విధానం కార్మికులకు చాలా ఉపయోగంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్ ఆఫ్ లేబర్ శేషగిరి బాబు, అడిషనల్ ప్రిన్సిపల్ సెక్రటరీ గంధం చంద్రుడు ఫ్యాక్టరీస్ అధికారులు పాల్గొన్నారు.

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# మే 7వ తేదీ నుండి కొత్త రేషన్ కార్డుల కొరకు దరఖాస్తు చేసుకోవచ్చు

కోట స్వర్ణసాగరం మే 6 :



మే 7వ తేదీ బుధవారం నుండి కొత్త రేషన్ కార్డులు పొందేందుకు దరఖాస్తు చేసుకోవచ్చని తిరుపతి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూపిలి రాధాకృష్ణారెడ్డి తెలిపారు.కోటలో పత్రికా ప్రకటన ద్వారా మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో చివరి నాలుగేళ్లు కొత్త రేషన్ కార్డులు మంజూరు వేయకపోగా అప్పటికే ఉన్న రేషన్ కార్డులను 300 యూనిట్లు విద్యుత్ వినియోగిస్తున్నారని, కార్డులోని యజమానుల పిల్లలు ఆదాయపన్ను చెల్లిస్తున్నారని, నాలుగు చక్రాల వాహనం ఉందని,ఐదు ఎకరాల పొలం ఉందనే సాకుతో లక్షలాది రేషన్ కార్డులను తొలగించారన్నారు.ఆ కారణంగా లక్షలాదిమంది ప్రభుత్వ పథకాలు పొందలేక పోయారన్నారు.ఆ కారణంగా రాష్ట్రంలో అఖండ విజయంతో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం మే నెల 7వ తేదీ బుధవారం నుండి కొత్త రేషన్ కార్డులు మంజూరు కొరకు దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయించిందని చెప్పారు.ఈ ప్రక్రియలో భాగంగా కొత్తగా రేషన్ కార్డు కావాలనుకునేవారు,రేషన్ కార్డులలో తమ పిల్లల పేర్లను నమోదు చేసుకోవాలనుకునేవారు, ఇప్పటికే రేషన్ కార్డులో పేరు ఉండి వివాహమై భార్యతో కలిసి విడిగా కొత్త రేషన్ కార్డు కావాలనుకునేవారు,రేషన్ కార్డులో చిరునామా మార్చుకోవాలని వారు,రేషన్ కార్డులో పొరపాట్లను సరిదిద్దుకోవాలనుకునేవారు మే 7వ తేదీ బుధవారం నుండి దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు.ప్రభుత్వం ద్వారా పొందాలనుకునే ఏ సంక్షేమ పథకానికైనా కూడా రేషన్ కార్డు లో పేరు నమోదయి ఉండటం, రేషన్ కార్డు కలిగి ఉండటం తప్పనిసరి కాబట్టి గతంలో రేషన్ కార్డు ఉండి వైకాపా ప్రభుత్వం ద్వారా రేషన్ కార్డు రద్దు చేయబడిన వారు కొత్త రేషన్ కార్డు కొరకు,రేషన్ కార్డులో పేర్ల నమోదుకు పేర్ల తొలగింపుకు, రేషన్ కార్డులో మార్పులకు చేర్పుల కొరకు తెలుగుదేశం జనసేన భారతీయ జనతా పార్టీ కూటమి ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాధాకృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు.

# 50 సంవత్సరాల ముందు చూపుతో మామిడి రైతుల సమస్యకు ముగింపు పలకాలి





## మామిడి రైతులకు సరైన గిట్టుబాటు ధర కల్పించాలి

## మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు పల్ప్ అందజేసేలా కృషి చేయాలి

## చిత్తూరు జిల్లా సమీక్ష కమిటీ సమావేశంలో పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్

ఐరాల మే 6 స్వర్ణ సాగరం :

ఐరాల పూతలపట్టు నియోజకవర్గం లో ప్రతి కుటుంబం మామిడి పంటపై ఆధారపడి జీవిస్తున్నారని, మామిడికి గిట్టుబాటు ధర కల్పించాలని పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ కోరారు. మంగళవారం చిత్తూరు జిల్లా సచివాలయంలో చిత్తూరు జిల్లా అభివృద్ధి సమీక్ష కమిటీ సమావేశం జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అధ్యక్షతన చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాద్ రావు , జాయింట్ కలెక్టర్ విద్యాధరి , పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ , మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు ఈ సందర్భంగా శాసనసభ్యులు మురళీమోహన్ ప్రసంగిస్తూ యాదమరి, తవణంపల్లి మండలాలలో తాగునీటి సమస్య పరిష్కారానికి అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులకు సూచించారు. చిత్తూరు జిల్లాలో గత 10 సంవత్సరాల కాలంలో సరాసరి వర్షపాతం బాగుండడంతో భూగర్భ నీటి మట్టం బాగుందన్నారు. సాగుకు నీరు ఎక్కువ అవసరం అయిన చెరకు, వరి మరియు వేరుశెనగ పంటల సాగు క్రమంగా తగ్గిందన్నారు. అధిక మొత్తంలో నీరు అవసరం లేని మామిడి సాగు 50 వేల హెక్టార్ల నుండి 1.5 లక్షల హెక్టార్ల పెరిగిందని తెలియజేశారు. సాగుకు ఇబ్బంది కలగకుండా ఉండేలా ప్రస్తుతం ఉన్న చెరువులు, కుంటలను సమర్థవంతంగా నిర్వహించి భూగర్భ నీటి మట్టం పుష్కలంగా ఉండేలా సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలని చెప్పారు. పామ్ ఆయిల్ సాగులో జిల్లా కలెక్టర్ నేతృత్వంలో జిల్లా యంత్రాంగం పని తీరు బాగుందన్నారు. 50 సంవత్సరాల ముందు చూపు తో మామిడి రైతుల సమస్యకు ముగింపు పలకాలని, పూతలపట్టు నియోజకవర్గం లో ప్రతి కుటుంబం మామిడి పంటపై ఆధారపడి జీవిస్తున్నారని, మామిడికి గిట్టుబాటు ధర కల్పించాలని ఆయన కోరారు. మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు పల్ప్ అందజేసేలా కృషి చేయాలని తెలియజేశారు. మామిడి పంటకు సంబంధించి పండించే సమయంలో వాతావరణ పరిస్థితుల నుండి అంతర్జాతీయ మార్కెటింగ్ విధానం వరకు అభివృద్ధి చెందేలా పరిశోధనా కేంద్రం చిత్తూరు జిల్లాకు అవసరం అని పేర్కొన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానానికి వచ్చే భక్తులకు మామిడి పండ్ల జ్యూస్ అందించేలా చర్యలు తీసుకుంటే రైతులకు చాలా మేలు జరుగుతుందన్నారు. పూతలపట్టు నియోజకవర్గంలో అత్యధిక ప్రమాదాలు జరిగే సామాజిక ఆరోగ్య కేంద్రం పి. కొత్త కోట వద్ద ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. వైద్య ఆరోగ్య శాఖలో ప్రభుత్వం కొన్ని కోట్లు ఖర్చు పెడుతున్నప్పటికీ పేద ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళు తున్నారని, ఈ శాఖ పరిధిలో ఉన్న పి హెచ్ సి, సి హెచ్ సి ప్రతి ఆసుపత్రి వారీగా ఇన్ పేషెంట్ ల వివరాలు, ఓ పి వివరాలు సమగ్రంగా చర్చించి ప్రభుత్వం ఖర్చు చేస్తున్న నిధులు సద్వినియోగం అయ్యేలా వైద్య ఆరోగ్య శాఖను బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ కు సూచించారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు పాల్గొన్నారు.

# కుట్టు మిషన్ల పంపిణీ మరియు ట్రైనింగ్ పేరుతో ప్రభుత్వ పెద్దలు బహిరంగంగా అవినీతికి పాల్పడుతున్నారు

## మడకశిర నియోజకవర్గం సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప

మడకశిర స్వర్ణ సాగరం మే 06 :



ఈ రోజు మడకశిర పట్టణం రంగే గౌడ్ వారి ఇంటి ఆవరణంలో వైస్సార్సీపీ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా మడకశిర నియోజకవర్గం సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప, రాష్ట్ర ఒకలిగా అనుబంధ కమిటీ అధ్యక్షులు రంగే గౌడ్ మాట్లాడుతూ కుట్టు మిషన్ల పంపిణీ మరియు ట్రైనింగ్ పేరుతో ప్రభుత్వ పెద్దలు బహిరంగంగా అవినీతికి పాల్పడుతున్నారు. ఈ పథకం క్రింద ఒక్కొక్క లబ్ధిదారునికి ప్రభుత్వం కేటాయించిన మొత్తం 23,000 రూపాయలైతే, కుట్టు మిషన్ కొనుగోలు ఖర్చు 4300 రూపాయలు, అవుట్ సోర్స్ కాంట్రాక్టుఖర్చు 3000 రూపాయలు మొత్తం 7300 రూపాయలు ఖర్చుపెట్టి 16700 రూపాయలు ను అవినీతి చేస్తున్నారు, ఒక లక్ష కుట్టు మిషన్ లకు గాను 73 కోట్ల రూపాయలు ను ఖర్చు పెట్టి 167 కోట్ల రూపాయలు ను దోపిడీ చేస్తున్నారు, అదేవిధంగా కమ్మ, ఆర్యా వైశ్య, క్షత్రియ, కాపు కార్పొరేషన్ క్రింద 115 కోట్ల రూపాయలు ను శాంక్షన్ కు సిద్ధ పరిచినారు, ఈ పథకం క్రింద మొత్తం 245 కోట్ల రూపాయలు అవినీతి చేస్తున్నారు.కనీసం కత్తెర, దారం తదితర వస్తువులను కిట్ల ద్వారా ఇవ్వవలసింది, కానీ బీసీ మహిళలే తీసుకొని పోవాలిసివస్తున్నది, తాగునీరు, టాయిలెట్ తదితర వసుతులను కాంట్రాక్టర్ సమకూర్చవలసింది, కానీ ప్రభుత్వ వసతులను ఉపయోగిస్తున్నారు. ఈ పథకాని కోసం టెండర్ ప్రక్రియ మొత్తం జనవరి నెలలో రిటైర్డ్ అయ్యాబోయే కోలా భాస్కర ఐఏఎస్ ద్వారా సాంక్షన్ చేపించడం జరిగింది. దీనికోసం టెండర్లను పిలవగా ప్రాథమిక దశలోనే 56 కంపెనీల ను రిజెక్ట్ చేయడం జరిగింది, మిగిలిన 9 లో 6 కంపెనీలను ఫైనాన్షియల్ బిడ్డను ఓపెన్ చేయడానికి ముందే డిస్ క్వాలిఫికేషన్ చేశారు, ఎల్ 2 మరియు ఎల్ 3 వచ్చిన కాంట్రాక్టర్ కి పథకం పనులను 95 శాతం అప్పగించి కేవలం వచ్చిన కాంట్రాక్టర్ ని పిలిచి మాట్లాడి 5000 కుట్టు మిషన్ల అమలు పరిధి మాత్రమే అప్పగించారు. దీని వెనక ప్రభుత్వ పెద్దలు, బీసీ మంత్రులు అధికారులు భాగస్వామ్యులైనారు. పథకాన్ని సక్రమంగా అమలు చేయలేని పక్షంలో వైఎస్ఆర్సిపి పార్టీ తరఫున పెద్ద ఎత్తున పోరాటం చేస్తాం, అదేవిధంగా బాధ్యులైన అధికారులు రాజకీయ నాయకులు జైలుకు వెళ్ళవలసి వస్తుందని హెచ్చరిస్తున్నాం. మీరు చేస్తున్న అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి డైవర్షన్ రాజకీయం ద్వారా, రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలుపరచడం ద్వారా వరుస అరెస్టులు కేసులను పెట్టి ప్రజల దృష్టిని మరల్చుతున్నారు. గత జగనన్న ప్రభుత్వంలో ఎటువంటి అవినీతికి తావు లేకుండా డిప్యూటీ ద్వారా డైరెక్ట్ గా మహిళల అకౌంట్లో డబ్బు వేయడం ద్వారా బీసీలకు ఇతరులకు లబ్ధి చేకూర్చారు, ప్రతి బీసీ మహిళకు 18750 రూపాయలు వేయడం ద్వారా వారికి ఏ రంగంలో ప్రావీణ్యత ఉందో ఆ రంగంలో వచ్చిన డబ్బును పెట్టుబడిగా పెట్టి ఆర్థికంగా నిలదొక్కుకున్నారు. ఇటువంటి దోపిడి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. ప్రజలలో వ్యతిరేకత విప్రత కాకుండా ముందే మేల్కొని ప్రజాస్వామ్యబద్ధంగా పాలన కొనసాగించాలని వైస్సార్ కాంగ్రెస్ పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరా మున్సిపాల్ ఛైర్మన్ తనయుడు జయరాజ్, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సత్యనారాయణ, టిడిపి పల్లి రంగనాథ్, శేషాద్రి, మాలేగౌడ్ తదితర వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు

# కనిగిరి ట్రాఫిక్ పోలీస్ లకు వైట్ హ్యాట్, కూలింగ్ గ్లాసెస్ అందచేసిన కనిగిరి డి.ఎస్.పి పి. సాయి ఈశ్వర్ యశ్వంత్



కనిగిరి స్వర్ణ సాగరం మే 06 :

కనిగిరి పట్టణం లో ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న పోలీసులకు ఎండ నుండి, వడ దెబ్బ నుండి తమను తాము రక్షించుకోడానికి ట్రాఫిక్ పోలీసులకు కనిగిరి డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ సీఐ ఖాజావళి, ఎస్. ఐ శ్రీ రామ్ సహకారంతో వైట్ హ్యాట్ మరియు కూలింగ్ గ్లాస్ లను ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా కనిగిరి పట్టణం లో ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చక్కగా విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ సిబ్బందిని డీఎస్పీ అభినందించారు. ఇలాగే ట్రాఫిక్ నిర్వహణ చేస్తు ప్రజల మన్ననలు పొందాలని డిఎస్పీ వారికి సూచించారు.

# రవాణా శాఖ మంత్రిని కలిసిన ఐరాల జడ్పిటిసి వి సుచిత్ర కన్నయ్య నాయుడు

ఐరాల మే 6 స్వర్ణ సాగరం :

ఐరాల రవాణా శాఖ మంత్రి ని కలిసిన ఐరాల మండలం జడ్పిటిసి వి సుచిత్ర కన్నయ్య నాయుడు. మంగళవారం చిత్తూరు జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి ని ఐరాల మండలం జడ్పిటిసి వి సుచిత్ర కన్నయ్య నాయుడు చిత్తూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్చం అందజేశారు , ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు తదితరులు.

# సృజనాత్మకత సమ్మిళతకు విద్యకు పెద్దపీట



## - సమ్మర్ క్యాంపు సద్వినియోగం చేసుకోవాలి

## - ప్రధానోపాధ్యాయులు బి.నరసింహారావు

స్వర్ణ సాగరం డోర్నకల్ మే 06 :

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు సమ్మిళత విద్య,సృజనాత్మకతకు పెద్దపీట వేస్తుందని పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.నరసింహారావు అన్నారు. మంగళవారం నుంచి సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిజిటల్ టెక్నాలజీని ఉపయోగించి విద్యార్థులు విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించడం,డ్రాయింగ్,క్రాఫ్ట్ వర్క్,ఆటల్లో నైపుణ్యత అందించడమే లక్ష్యంగా సమ్మర్ క్యాంప్ పనిచేస్తుందని తెలిపారు.ఈనెల 20 వరకు పక్షం రోజులపాటు ఉదయం 8 నుంచి 10:30 గంటల వరకు పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. స్నాక్స్ అందించనున్నట్లు తెలిపారు.విద్యార్థుల తల్లిదండ్రులు సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఎన్.అప్పిరెడ్డి,కె. శంకర్,జి.బిచ్చు,టి. సమిత,సలోమి తదితరులున్నారు.

# పాత పాల్యం పంచాయతీలో ముమ్మరంగా పారిశుధ్య పనులు



ఐరాల మే 6 స్వర్ణ సాగరం :

ఐరాల మండలం పాత పాల్యం పంచాయతీ లో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పారిశుద్ధ్య పనులు. పాత పాల్యం పంచాయతీ జనసేన పార్టీ సర్పంచ్ లోకేష్ రాయల్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు చేయించారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను, దిబ్బలను, నిలిచి ఉన్న మురికి నీటిని, శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ధనలక్ష్మి, మండల విస్తరణ అధికారి శ్యామల, పంచాయతీ కార్యదర్శి ఇందిరా, పంచాయతీలోని ప్రజలు, లోకయ్య ,ప్రవీణ్ ,చందు, సుబ్రహ్మణ్యం ,రెడ్డప్ప, జ్ఞాన ప్రకాష్ ,వేణుగోపాల్, సుధాకర్, పంచాయతీలోని తదితరులు ఉన్నారు.

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక
RNI No : APTEL/2020/15905



## పూతలపట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే



**పూతలపట్టు స్వర్ణసాగరం మే 6 :**

మంగళవారం ఉదయం పూతలపట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ వినయ్ కుమార్ గారిచే ఆశా కార్యకర్తల సమావేశం నిర్వహించ బడింది. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ మూర్తి కమ్యూనిటీ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ గెజిటెడ్, ఏఎన్ఎం లు దీన, సురేఖ, అంజలి, చరిత, రాణి, ప్రేమ లత, పుష్ప లత, సూర్య కల, విష్ణు దేవి, దేవి ప్రియ, గజ లక్ష్మి తదితరులు అలాగే ఆశా కార్యకర్తలు, లాబ్ టెక్నీషియన్ వంశీ, స్టాఫ్ నర్సు సుసమ్మ, ఫార్మసిస్ట్ కాంచన , ఆప్తల్మిక్ ఆఫీసర్ ఉమా మహేశ్వరి పాల్గొన్నారు

## న్యాయవాది పులి శ్రీకాంత్ కు ఘన సన్మానం..



**స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి, :**

న్యాయ సలహాలతో పాటు న్యాయ పోరాటానికి సిద్ధమైన దళిత సంఘ సీనియర్ నేత న్యాయవాది పులి శ్రీకాంత్ గారికి మంగళవారం ఘన సన్మానం లభించింది.. నల్లకోటు ధరించి ప్రజా సమస్యలను పరిష్కరించడానికి సిద్ధమైన అడ్వకేట్ పులి శ్రీకాంత్ గారిని శ్రీకాళహస్తిలోని ఆయన స్వగృహం నందు దళిత సంఘాల నాయకులు మంగళవారం కలిసి ఘనంగా సత్కరించారు.. దుశ్శాలువలతో పూలమాలలు వేసి సన్మానించి శుభాకాంక్షలు తెలపడంతో పాటు అభినందించారు.. నూతన అడ్వకేట్ గా బాధ్యతలు చేపట్టిన అడ్వకేట్ పులి శ్రీకాంత్ గారిని సన్మానించిన వారిలో దళిత సంఘం సీనియర్ నాయకులు డాక్టర్ అల్లం జయ కిరణ్,అల్లం మని, సుబ్బరామయ్య, కాంగ్రెస్, అంకయ్య, గాలి రవి, రామకృష్ణయ్య, దారా ఈశ్వర్, విష్ణువర్ధన రాజు తదితరులు పాల్గొన్నారు.

## జామీనుదారుడు కి ఒక లక్ష జరిమా నా

**ఐరాల మే 6 స్వర్ణ సాగరం :**

ఐరాల పోలీస్ స్టేషన్ కు సంబంధించిన రెండు రెడ్ శాండల్ కేసులలో ఉన్న ముద్దాయి లకు జామిని దారులు గా ఉన్న మొదటి జామిని ధారైన నాగరాజు,తండ్రి సిద్ధయ్య, పీలేరు వాస్తవ్యులు ముద్దాయిలను కోర్టులో హాజరు పరచుకోకుండా ఉన్నందుకు గాను మంగళవారం తిరుపతి రెడ్ శాండల్ స్పెషల్ కోర్ట్ జడ్జి అయిన నరసింహమూర్తి ఆరు నెలలు జైలు శిక్ష లేదా ఒక లక్ష నగదు జరిమానాగా విధించడం జరిగినది.

## వీరబ్రహ్మేంద్రస్వామి వార్షికోత్సవ వేడుకలు



**బంగారుపాళ్యం. స్వర్ణసాగరం. మే 6 :**

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలం బొమ్మాయిపల్లి గ్రామంలో వెలసిన శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానం 42వ వార్షికోత్సవ వేడుకలు గురువారం నుండి వైభవంగా నిర్వహిస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. గురువారం నుండి శనివారం వరకు ప్రతిరోజు గణపతి పూజ,కలశ పూజ,అభిషేకం,హెూమాలు,రథోత్సవం, అన్నదాన కార్యక్రమం, ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యనిర్వాహకులుగా కె.పట్టాభి,కె.మునస్వామి,కె.నారాయణస్వామి,కె.రవి,కె.రమేష్, బొమ్మాయిపల్లి గ్రామస్తులు వ్యవహరిస్తున్నారు

## భారీ గాలులకు గోడకూలి యువకుడు మృతి మరో వ్యక్తికి తీవ్ర గాయాలు





**ఏర్పేడు స్వర్ణ సాగరం మే6 :**

మండలంలోని చిందేపల్లి దళితవాడకు చెందిన శెట్టిపల్లి అంజి (వయసు 25సం.) యువకుడు మంగళవారం ఒక్కసారిగా భయంకరమైన ఈదురు గాలులకు ఉరుములు మెరుపుల ధాటికి పక్కనే ఉన్న గోడ కూలి పైన పడటంతో దుర్మరణం చెందారు. ఈ సంఘటనలోమరో వ్యక్తి కోటి(వయసు 27సం.) త్రీవ గాయాలతో ప్రాణాపాయం నుంచి బయటపడడం జరిగింది. ఈ సంఘటన స్థానికులను కలిచివేసింది. అంజి కుటుంబంలో ఈ సంఘటనతో విషాదఛాయలు నెలకొన్నాయి.

## "వెంకనపాలెం లోవైభవంగ శ్రీరామనవమి వేడుకలు"

### శ్రీరామ నామస్మరణతో మార్మోగిన 'మత్స్యకార పాలెం'

**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం మే 6 :**

మండలంలోని వెంకన పాలెంమత్స్యకార పాలెం లో వైభవంగా నిర్వహించిన శ్రీరామనవమి వేడుకలు మంగళవారంతో ముగిశాయి.గ్రామస్తుల ఆధ్వర్యంలో శ్రీరామనవమి కళ్యాణ మహెూత్సవం అదేవిధంగా గ్రామ ఉత్సవం నిర్వహించారుసుదూర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చివేడుకల్లో పాల్గొన్నారుప్రతి సంవత్సరము గ్రామంలో సమైక్యంగాతమ ఆరాధ్య దైవం గాశ్రీరామునిఆరాధిస్తూ ఆయన వేడుకలను రంగ రంగ వైభవంగా నిర్వహించడం కొనసాగుతుందిఈ సందర్భంగా స్థానిక భక్తులు మాట్లాడుతూ తమ గ్రామంలో శ్రీరాముని వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు.శ్రీరాముని ఆశీస్సులతో తమ గ్రామం సుభిక్షంగా ఉండాలనిభావిస్తున్నట్లు తెలిపారు .ఈ వేడుకల్లోగ్రామ పెద్దకాపు పా మంజిరామయ్యకొండూరు వెంకటరమణయ్య అక్కయ్య గారి ఆదెయ్యపామంజిరామకృష్ణపేటం గారివెంకటేశ్వర్లు ముత్యాల మహేష్స్థానిక గ్రామస్తులు దైవ భక్తులు పాల్గొన్నారు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి





## సంగమేశ్వర గిరిజన కాలనీలో పర్యటించిన జనసేన నేత సురేష్ నాయుడు



**మనుబోలు స్వర్ణ సాగరం మే6 :**

సర్వేపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు సర్వేపల్లి నియోజకవర్గంలోని మనుబోలు మండలం బద్వేల్ రోడ్డు సమీపంలో ఉన్న గిరిజన సంగమేశ్వర కాలనీ నందు పర్యటించి గిరిజనుల యొక్క సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగిందికూటమి ప్రభుత్వం ప్రజాప్రవక్త ప్రజల కోసం పేద గిరిజనుల కోసం వాళ్ల సమస్యలను పరిష్కరించడం కోసం ఎప్పుడు అందుబాటులో ఉంటుంది అందులో భాగంగా సంగమేశ్వర గిరిజన కాలనీ నందు కొంతమందికి ఇళ్ల పట్టాలు లేవు అని చెప్పి చెప్పడం జరిగింది అదేవిధంగా ఒక కిడ్నీ బాధితుడు మంచం లోనే ఉండడం ఇక్కడ నివాసం ఉంటున్న పిల్లలు స్కూల్ కి వెళ్లాలంటే మనుబోలు కి బాడుగ ఆటోలో వెళ్లే పరిస్థితి దీనిపైన కూడా మాకు కొంత ఊరట కల్పించండి అని చెప్పి చెప్పడం జరిగింది. వారికి ఇళ్ల పట్టాల విషయం మంచం లో ఉన్న కిడ్నీ బాధితులకు గురించి మంచి వైద్యం అందించే విధంగా మిగిలిన పిల్లలకు సంబంధించి ఆటో ఫెసిలిటీ గురించి ఇవన్నీ కూడా స్థానిక శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్లి వాళ్ళ సమస్యలను వదిలి స్థాయిలో పరిష్కరించే దానికి మావంతమైన కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది అదేవిధంగా సర్వేపల్లి నియోజకవర్గంలోని 117 పంచాయతీల్లో ఉన్న పేద గిరిజనులకి విద్యా వైద్యం నివాసం లాంటి విషయాలలో కూటమి ప్రభుత్వం ముందుండి పని చేస్తుందని తెలియజేస్తున్నాం.ఈ కార్యక్రమంలో పోట్లూరు సుబ్రహ్మణ్యం ,స్థానిక మనుబోలు మండల నాయకులు కంటే సుధాకర్, గండు ఆనంద్, శరత్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## 8 నుండి ఆంజనేయ స్వామి నూతన విగ్రహ ప్రతిష్టాపన





**అమరాపురంమండలం స్వర్ణ సాగరం మే6 :**

మండల పరిధిలోని నడలుడం గ్రామం నందు ఈనెల 8వ తేదీ నుండి 11వ తేదీ వరకు ఆంజనేయస్వామి నూతన దేవాలయం విగ్రహ పున ప్రతిష్టాపన మరియు శిఖర కలశ స్థాపన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నడలుడం గ్రామస్తులు తెలిపారు. 8న గంగాపూజ, గణపతిపూజ, నవగ్రహారాధన,9న స్వామి వారి విగ్రహ ప్రతిష్టాపన, కలశ స్థాపన హెూమం,10న ఆంజనేయ స్వామి ఉత్సవ మూర్తిని ప్రధాన వీధుల గుండా ఊరేగింపు,11న ఆంజనేయ స్వామికి101 ఎడ పూజ భూతప్ప సేవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ప్రతినిత్యం విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వారి పేర్కొన్నారు. వివిధ సంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేసినట్లు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఆస్తమా నివారణకు ఇన్హేలర్ చికిత్సలను అందరికీ అందుబాటులోకి తేవాలి



### (నేడు ప్రపంచ ఆస్తమా నివారణ దినోత్సవం)

### డాక్టర్ సి. ప్రేమ్ దిప్,పల్మనాలజిస్ట్.

**నెల్లూరు స్వర్ణ సాగరం మే 6 :**

ఆస్తమా వ్యాధిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని, ఆస్తమా నివారణ కొరకు పిల్లలు, పెద్దలు ఇన్హేలర్ చికిత్సలను అందుబాటులో ఉంచుకోవాలని ప్రముఖ ఊపిరితిత్తుల వైద్య నిపుణులు డాక్టర్ సి.ప్రేమ్ దీప్ అన్నారు. మంగళవారం, స్థానిక జ్యోతినగర్ లోని రామ రాఘవయ్య ప్రధమ చికిత్సలయం ఆవరణమునందు కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (పి.యం.పి అసోసియేషన్ ఆఫ్ ఇండియా) బిలీవ్ మల్టీస్పెషాలిటి హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన సదస్సు మరియు ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా డాక్టర్ సి.ప్రేమ్ దీప్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ ఆస్తమా పై అవగాహన అవసరమని, ఆస్తమా వ్యాధిపట్ల ప్రజల్లో అపోహలు తొలగించాల్సిన బాధ్యత "ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్" పై ఉందన్నారు. ఈ వ్యాధి నివారణకు నేడు అత్యాధునిక వైద్య చికిత్సలు, పరికరాలు అందుబాటులో ఉన్నాయని, ఇన్హేలర్స్, నెబ్యులైజర్స్, స్టెరాయిడ్స్ వాడడం వల్ల ఇతర దుష్ప్రభావాలు కలగకుండా నేరుగా ఊపిరితిత్తుల మీద పనిచేస్తాయని డా.ప్రేమ్ దీప్ వివరించారు. నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకే ముప్పు వాటిల్లుతుందని చెప్పారు. ఆస్తమా, ఉబ్బసానికి వయసుతో సంబంధం లేదని, ఈ సమస్య ఎవరికైనా ఎప్పుడైనా రావచ్చు అని అన్నారు, సాధారణ అలర్జీ కూడా దీర్ఘకాలంలో ఆస్తమాకు దారి తీయొచ్చని, ముఖ్యంగా వంశపారంపర్యంగా సంక్రమించ వచ్చని, వాతావరణ కాలుష్యం వల్ల రావచ్చని, జీవనశైలిలో మార్పు, ఆహారశైలిలో మార్పు వల్ల కూడా రావచ్చునన్నారు, కృత్రిమ పదార్థాల రంగులు, రసాయనాల వల్ల కూడా రావచ్చని, ఫుడ్ అలర్జీ డస్ట్ ఎలర్జీ వల్ల రావచ్చని, కొందరికి పుట్టుకతోనే, మరికొందరికి బాల్యంలో రావచ్చని, పరిశ్రమల నుంచి వెలువడే పొగవల్ల కూడా ఆస్తమా రావచ్చని ఆయన తెలిపారు.

ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన విశ్రాంత వీఆర్వో దూడల వెంకయ్య మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఆస్తమా గురించి అవగాహనను ప్రోత్సహించడానికి ప్రతి సంవత్సరం మే నెలలోని మొదటి మంగళవారం రోజు ప్రపంచ ఆస్తమా సంరక్షణ దినోత్సవం ను జరుపుకుంటారని, ఈ శిబిరమునందు ఆస్తమాతో బాధపడుతున్నటువంటి పిల్లలకు, పెద్దలకు పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేయడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. అనంతరం పీ.హెచ్.పీ నాయకులు డాక్టర్ సి. ప్రేమ్ దీప్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ షేక్ రసూల్, హాస్పిటల్స్ కోఆర్డినేటర్ కొండాపురం వెంకటేశ్వర్లు, జిల్లా పీ.హెచ్.పీ నాయకులు షేక్ సత్తార్, శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, ఎం.శ్రీధర్ రావు, కే.రామరాఘవయ్య, జాకీర్, నిస్సారు, పట్టాభిరామరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ పరికరాల పంపిణీ..



**అమరాపురం స్వర్ణ సాగరం మే 06 :**

అమరాపురం మండలంలోని మండల వ్యవసాయ అధికారి కార్యాలయం దగ్గర గతంలో డబ్బులు కట్టిన రైతులకు స్ప్రేయర్లను పంపిణీ చేయడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మండలంలో డబ్బు కట్టిన రైతులకు 26 హెచ్ టి పి స్ప్రేయర్లు రావడం జరిగిందని వారికి పంపిణీ చేయడం జరిగిందని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మంజునాథ్ విస్తరణ అధికారి అమర్నాథ్ రైతు సేవ కేంద్రాల అధికారులు రంగనాథ్, పవిత్ర ,మహాలక్ష్మి రైతులు పాల్గొనడం జరిగింది..

# మే 20 జరుగు దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

### ఏపీ ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుగ్గిరాల అన్నపూర్ణమ్మ

### మే 20 జరుగు దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని

**తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం మే 6 :**

ఏపీ ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుగ్గిరాల అన్నపూర్ణమ్మ పిలుపు ఇచ్చారు మేడే వారోత్సవాల్లో భాగంగా తోటపల్లి గూడూరు మండలం కోడూరు పీహెచ్సీ మరియు వరిగొండ పీహెచ్ సి లలో ఆశా వర్కర్స్ మండల నాయకులు మధుసూదనమ్మ రేణుకమ్మల ఆధ్వర్యంలో సీఐటీయూ జెండా ఆవిష్కరించిన అనంతరం దుగ్గిరాల అన్నపూర్ణమ్మ మాట్లాడుతూ.... ఈనెల 20 దేశవ్యాప్తంగా కార్మికులు సమ్మె చేస్తున్నారని కార్మికులను యజమానులు కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోర్సు రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షించాలని ఆశలతో పాటు స్కీం వర్కర్లు కార్మికులుగా గుర్తించి కనీస వేతనం 26,000 చెల్లించాలని ఒప్పంద జీవోలు విడుదల చేయాలని చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్స్ తో కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు ఈనెల 20 జరుగుతున్న దేశభక్త సమ్మెలో ఆశా వర్కర్లు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు సిఐటియు టి పి గూడూరు మండల కార్యదర్శి మారుబోయిన రాజ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మికుల ప్రయోజనాల కోసమే చట్టాలను మార్పు చేస్తున్నామంటూ 150 ఏళ్ల క్రితం కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలలో కార్మికులకు ఉపయోగపడే అంశాలను తొలగించి లేబర్ కోడ్స్ తెచ్చింది ఈ అవకాశంతో పెట్టుబడిదారులు వారానికి 48 గంటలుగా ఉన్న పని విధానాన్ని 72 గంటల నుంచి 90 గంటలకు పెంచాలని ప్రభుత్వాలపై ఒత్తిడి తెస్తున్నారని వేతనాల కోసం కార్మికులు బేరసారాలు ఆడే హక్కులు తొలగిస్తున్నారని నిధులు ఎగ్గొట్టిన యజమానులు కాంట్రాక్టర్లపై ఏ విధమైన శిక్షలు ఉండవని. ఏదో ఒక కుంటి సాకుతో యూనియన్ల గుర్తింపు రద్దు చేస్తున్నారని కార్మిక వర్గం జన్మ హక్కు అయిన సమ్మె హక్కును తొలగిస్తున్నారని ఈ తరుణంలో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలతో పాటు ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొట్టే విధానాలకు మన రాష్ట్రంలోని అధికార ప్రతిపక్ష పార్టీలు వంత పాడుతున్నాయని ఈ ప్రజా వ్యతిరేక విధానాలు తిప్పి కొట్టేందుకు కార్మిక హక్కులసాధనకై దేశంలోని యావత్తు కార్మిక వర్గం సంఘటితంగా పోరాడుతుందని అందుకోసమే మే 20 జరుగుతున్న దేశవ్యాప్త సమ్మె లో ఆశ వర్కర్స్ అందరూ నిధులు బహిష్కరించి సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు భాగంగా తోటపల్లి గూడూరు మండలం కోడూరు P H C మరియు వరిగొండ P H C లలో ఆశా వర్కర్స్ మండల నాయకులు మధుసూదనమ్మ రేణుకమ్మల ఆధ్వర్యంలో సీఐటీయూ జెండా ఆవిష్కరించిన అనంతరం దుగ్గిరాల అన్నపూర్ణమ్మ గారు మాట్లాడుతూ.... ఈనెల 20 దేశవ్యాప్తంగా కార్మికులు సమ్మె చేస్తున్నారని కార్మికులను యజమానులు కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోర్సు రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షించాలని ఆశలతో పాటు స్కీం వర్కర్లు కార్మికులుగా గుర్తించి కనీస వేతనం 26,000 చెల్లించాలని ఒప్పంద జీవోలు విడుదల చేయాలని చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్స్ తో కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు ఈనెల 20 జరుగుతున్న దేశభక్త సమ్మెలో ఆశా వర్కర్లు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు సిఐటియు టి పి గూడూరు మండల కార్యదర్శి మారుబోయిన రాజ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మికుల ప్రయోజనాల కోసమే చట్టాలను మార్పు చేస్తున్నామంటూ 150 ఏళ్ల క్రితం కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలలో కార్మికులకు ఉపయోగపడే అంశాలను తొలగించి లేబర్ కోడ్స్ తెచ్చింది ఈ అవకాశంతో పెట్టుబడిదారులు వారానికి 48 గంటలుగా ఉన్న పని విధానాన్ని 72 గంటల నుంచి 90 గంటలకు పెంచాలని ప్రభుత్వాలపై ఒత్తిడి తెస్తున్నారని వేతనాల కోసం కార్మికులు బేరసారాలు ఆడే హక్కులు తొలగిస్తున్నారని నిధులు ఎగ్గొట్టిన యజమానులు కాంట్రాక్టర్లపై ఏ విధమైన శిక్షలు ఉండవని. ఏదో ఒక కుంటి సాకుతో యూనియన్ల గుర్తింపు రద్దు చేస్తున్నారని కార్మిక వర్గం జన్మ హక్కు అయిన సమ్మె హక్కును తొలగిస్తున్నారని ఈ తరుణంలో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలతో పాటు ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొట్టే విధానాలకు మన రాష్ట్రంలోని అధికార ప్రతిపక్ష పార్టీలు వంత పాడుతున్నాయని ఈ ప్రజా వ్యతిరేక విధానాలు తిప్పి కొట్టేందుకు కార్మిక హక్కులసాధనకై దేశంలోని యావత్తు కార్మిక వర్గం సంఘటితంగా పోరాడుతుందని అందుకోసమే మే 20 జరుగుతున్న దేశవ్యాప్త సమ్మె లో ఆశ వర్కర్స్ అందరూ నిధులు బహిష్కరించి సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు



# మంత్రిలోకేష్ పర్యటనకు సర్వం సిద్ధం

### ఏర్పాట్లును పరిశీలించిన పార్లమెంట్ అధ్యక్షుడు నరసింహ యాదవ్, షాప్ చైర్మెన్ రవినాయుడు

**సత్యవేడు స్వర్ణ సాగరం మే 06 :**

సత్యవేడు నియోజకవర్గ కేంద్రంలో ఈనెల 7 న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి , మంత్రి నారా లోకేష్ పర్యటన కొనసాగనున్న సందర్భంలో ఆపార్టీ పార్లమెంట్ అధ్యక్షుడు నరసింహ యాదవ్, షాప్ చెర్మెన్ రవి నాయుడు, పరిశీలకులు సత్యవేడు చంద్రుడు చంద్రశేఖర్ నాయుడు, కో ఆర్డి నేటర్ శ్రీపతి బాబు, లు స్థానిక నేతలతో కలిసి ఏర్పాట్లును పరిశీలించారు.తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాకముందు సత్యవేడు మీదుగా యువగళం పాదయాత్ర చేపట్టిన మంత్రి లోకేష్ ఇచ్చిన మాట ప్రకారం పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తను కలుసుకోనున్నట్లు నరసింహ యాదవ్ తెలిపారు.ఒకవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్, మంత్రులు, అధికారులు ప్రజల్లో ఉంటూ ప్రజల సంక్షేమం దిశగా అడుగువేస్తూ అభివృద్ధి బాటలో రాష్ట్రాన్ని నడిపిస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు.తెలుగుదేశం పార్టీ విజయానికి మెట్లుగా నిలిచిన ప్రతి ఒక్క కార్యకర్తను కలిసి వారి కష్టానికి గుర్తుగా ప్రసంశా పత్రాలను మంత్రి లోకేష్ అందజేయనున్నట్లు తెలిపారు.రాష్ట్ర అభివృద్ధికి 879 కోట్లు, చేతి వృత్తుల వారి సంక్షేమం కోసం 1000 కోట్లు ఆదరణ పథకం కోసం నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రేపు జరగబోయే సభ కు నియోజకవర్గ నలుమూల నుంచి కార్యకర్తలు పాల్గొని తమ సమస్యలను తెలపాలని, తక్షణ పరిష్కారం చేసేలా మంత్రి లోకేష్ చర్యలు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.అలాగే షాప్ చెర్మెన్ రవినాయుడు మాట్లాడుతూ రేపు జరిగే సభ ముగిసిన తర్వాత మంత్రి లోకేష్ ప్రతి కార్యకర్తతో ముఖాముఖి సమావేశం జరుగుతుందన్నారు.రాత్రికి ఇక్కడ బస చేసి మరుసటి రోజు ఉదయం శ్రీసిటీ లో 5వేల కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఎల్ జి పరిశ్రమ కు భూమి చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తే కఠిన చర్యలు తప్పవు...!







### స్పందించిన రెవెన్యూ అధికారులు 4 మట్టి టిప్పర్లు సీజ్

### పర్మిషన్లు లేకుండా మట్టిని చేర్చిన ప్రాంతాన్ని కొలతలు వేసుకొని వెళ్లిన జిల్లా మైనింగ్ ఆర్ ఐ వసుమతి

**స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా మే / 06 :**

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో రాత్రి పగలు తేడా లేకుండా సుమారు 15 టిప్పర్లతో అక్రమ మట్టిదందా చేస్తున్న మట్టి మాఫియాకు సంబందించి సోషల్ మీడియాలో వచ్చిన వార్తలపై స్పందించిన హుజూర్ నగర్ రెవెన్యూ అధికారులు మండల గిర్దావర్ ఎండి షరీఫ్ మరియు జూనియర్ అసిస్టెంట్ మేకపోతుల శ్రీనివాస్ తో కలిసి హుజూర్ నగర్ ఇందిరా చౌక్ వద్ద టీఎస్ 05 యు బి 6226 మామిడి సలేందర్, గ్రామం :తుంగతుర్తిఏపీ 07 టీజే 1256, బానోతు రాములు, గ్రామం :నక్క గూడెం.టీఎస్ 05 యు బి 6220వీరబోయిన అఖిల్ ,గ్రామం : తుంగతుర్తి ఏపీ 37 టి డి 8899 టిప్పర్ డ్రైవర్ పరారీలో ఉన్నట్లు మండల గిర్దావర్ షరీఫ్ తెలిపారు 4 మట్టి టిప్పర్లను సీజ్ చేసి తహసీల్దార్ కార్యాలయానికి తరలించారు.పర్మిషన్ లేకుండా మట్టి తోలుకున్న యాజమాన్యానికి భారీ షాక్ తగిలినట్టు అయ్యింది

శని ఆది సోమవారం అక్రమంగా మట్టి తరలిస్తున్న విషయాలపై జిల్లా మైనింగ్ అధికారులకు పత్రిక విలేకరులు ఫిర్యాదు చేయడంతో స్పందించిన జిల్లా అధికారి సోమవారం మైనింగ్ ఆర్ ఐ వసుమతి ని విచారణకు పంపారు.స్థానిక రెవెన్యూ అధికారులు టిప్పర్లను సీజ్ చేయడంతో అట్టి మట్టి తరలించిన శ్రీ లక్ష్మీ పార్ బాయిల్డ్ రైస్ మిల్ ప్రాంతాన్ని ఆమె పరిశీలించి కొలతలు వేసుకున్నారు. యాజమాన్యంపై కేసులు నమోదు చేసి భారీగా పెనాల్టీలు విధించడం జరుగుతుందని ఆమె తెలిపారు



# నేరాల నియంత్రణకు కృషి చేయాలి



### సీఐ ఖాజావలి

**కనిగిరి స్వర్ణసాగరం మే 06 :**

కనిగిరి సర్కిల్ పరిధిలో నేర నియంత్రణకు పోలీసులు కృషి చేయాలని కనిగిరి సీఐ ఖాజావలి సూచించారు. పట్టణంలోని సర్కిల్ కార్యాలయంలో ఎస్ఐలు సిబ్బందితో కలిసి మంగళవారం సీఐ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్లో నమోదైన కేసులు వాటి పరిష్కారాలపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా సీఐ ఖాజావలి మాట్లాడుతూ పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలని ఎస్ఐ లకు ఆదేశించడం జరిగింది.

# కనిగిరి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### తహసిల్దార్ రవిశంకర్

**కనిగిరి స్వర్ణ సాగరం మే 06 :**

కనిగిరి మండలంలో ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ అధికారులకు తెలిపినట్లు కనిగిరి తహసిల్దార్ రవిశంకర్ మంగళవారం తెలిపారు. అందువల్ల మండలంలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు.పొలాలలో వ్యవసాయం చేసే రైతులు ఉరుములు మెరుపులు వచ్చినప్పుడు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ఆయన సూచించారు.

# ఐక్య పోరాటం చేయాలి

### పీసీ కేశవరావు

**కనిగిరి స్వర్ణ సాగరం మే 06 :**

కార్మిక కర్షక జాతీయ సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు పీసీ కేశవరావు అన్నారు. కనిగిరి సీఐటీయూ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం జరిగిన మండల కమిటీ సమావేశలో అయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 20 న జరగనున్న కార్మిక కర్షక జాతీయ సమ్మెను విజయవంతం చేయాలన్నారు.కార్మికులు హక్కులను కాలరాస్తున్న మోదీ మొండి వైఖరిని విడనాడాలని డిమాండ్ చేశారు.కార్మికులు హక్కులు కోసం ఐక్యంగా పోరాటం చేయాలనీ ఆయన పిలుపునిచ్చారు.

# బాలికలుకు మహిళా శిశు సంక్షేమ శాఖ నిర్వహించిన కిషోరీ వికాసి






**రేణిగుంట స్వర్ణ సాగరం మే 07 :**

రేణిగుంట మండలం ఏఎన్ఆర్ కాలనీలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కిషోరీ వికాసం పై బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ అనంతలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన కిషోర్ వికాసం కార్యక్రమం యుక్త వయసు గల బాలికలకు శారీరిక మానసిక జాగ్రత్తలు వ్యక్తిగత పరిశుభ్రత వంశిక ఆహారంపై వివరించారు మహిళా శిశు సంక్షేమ కార్యదర్శి మల్లీశ్వరి మాట్లాడుతూ బాలికలు సెల్ఫోన్ వినియోగం సైబర్ నేరాల పట్ల జాగ్రత్తలు పరిచయం లేని వ్యక్తులతో ఫోన్ సంభాషణ చాటింగ్ చేయరాదని అందువల్ల ఎదురయ్యే దుష్పరిణామాలు గురించి తెలియజేశారు ప్రగతి సంస్థ మండల కోఆర్డినేటర్ జయలక్ష్మి మాట్లాడుతూ బాల్య వివాహాలు అనర్ధాలు ఆరోగ్యపరంగా ఎదురయ్యే సమస్యలు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన బాలికలకు విద్య యొక్క ప్రాముఖ్యత యుక్త వయసులో బాలికలు శారీరక మార్పులు మానసిక పరిణామాలు అందుకు తీసుకోవలసిన జాగ్రత్తలు వ్యక్తిగత పరిశుభ్రత పై వివరించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ రాధమ్మ సంఘమిత్ర కిషోర్ బాలికలు పాల్గొన్నారు గ్రామంలో బాల్య వివాహాలపై వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశార.

# అనాధ కుటుంబాన్ని ఆదుకున్న గ్లామ్ స్టూడియోస్ అధినేత



**శ్రీరంగరాజపురం :స్వర్ణ సాగరం: మే ( 6) :**

గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ శ్రీరంగరాజపురం మండలం స్థానిక గ్రామంలో ఉన్న గత రెండు రోజులకు వివిధ పత్రికల్లో అవ్వకు కష్టం అనే శీర్షిక వెలబడింది. ఈ సందర్భంగా గ్లామ్ స్టూడియోస్ అధినేత రాజ్ కమల్, వాయిస్ ఆఫ్ ఇంస్టాగ్రామ్ చిత్తూరు గ్రూప్ రవికిరణ్ లు కలిసి మంగళవారం వారు స్వగ్రామానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా పేద కుటుంబంలో ఉన్న అవ్వ.. అవ్వతో పాటు ఉన్న పిల్లలను చూసి చలించారు. ఈ క్రమంలో వారి కుటుంబానికి దాదాపు రూపాయలు 10000 కూడిన నిత్యవసర సరుకులు అందించారు. దాంతోపాటు కుటుంబ అవసరమేరకు బట్టలు కూడా అందించడంతో వారి కుటుంబంలో సంతోషం పెల్లి బికింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొందర్లో వారి కుటుంబం నివసించడానికి తమ వంతు కృషి చేస్తామని వారు తెలిపారు.

# సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు అరికట్టవచ్చు.




**- ఎస్సై గడ్డం ఉమా**

**సీసీ కెమెరాల కోసం విరాళాలు అందజేస్తున్న గ్రామస్తులు**

**స్వర్ణ సాగరం డోర్నకల్, మే 06 :**

గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల నేరాలు అరికట్టే అవకాశం ఉందని ఎస్సై గడ్డం ఉమా అన్నారు. మండల పరిధిలోని గొల్లచెర్ల గ్రామంలో డోర్నకల్ సిఐ బి రాజేష్ నాయక్ ఆదేశాల మేరకు గత కొద్ది రోజుల నుండి సీసీ కెమెరాల ఏర్పాటుపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. మంగళవారం గ్రామ పెద్దలు సమక్షంలో లక్ష రూపాయలు విరాళాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై ఉమా మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసుల తో సమానమని, సీసీ కెమెరాల వల్ల భద్రత ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాలు, దొంగతనాల నివారణకు రోడ్డు ప్రమాదాల్లో వాహనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని ఆమె తెలిపారు. గ్రామంలోని ప్రధాన రహదారులు, చౌరస్తాలో ఏర్పాటు చేస్తే నేరాలను అరికట్టవచ్చని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ పెద్దలు, దాతలు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పగిడిపాల వెంకటేశ్వర్లు, మాజీ జడ్పీటీసీ గొర్ల సత్తిరెడ్డి, మాజీ సర్పంచ్ లు సిహెచ్ సమ్మిరెడ్డి, గంధసిరి ఉపేందర్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు భూక్యా డిజె శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు తాటికొండ శ్రీనివాస్ రెడ్డి, వీరన్న,హెడ్ కానిస్టేబుల్ రాములు,బ్లూ కోర్టు కానిస్టేబుల్ ముజాఫర్, శివ , కానిస్టేబుల్ సైదులు, హేమ సుందర్ బలరాం తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కురక్షణ చట్టం నియోజకవర్గ అధ్యక్షుని ఎన్నిక



**హుజూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షునిగా కొమ్ము మహేష్**

**నియామక పత్రాన్ని అందజేసిన సూర్యపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాంపాటి సందీప్**

**స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా మే / 06 :**

సమాచార హక్కు రక్షణ చట్టం హుజూర్ నగర్ నియోజకవర్గం అధ్యక్షులుగా మేళ్లచేర్వు మండలానికి చెందిన కొమ్ము మహేష్ ను ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగింది.ఎన్నిక అనంతరం సమాచార హక్కు రక్షణ చట్టం సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాంపాటి సందీప్ నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం అనేది భారత పౌరులకు ప్రభుత్వ సమాచారాన్ని పొందే హక్కును కల్పించే చట్టం.ఈ చట్టం 2005లో ఆమోదించబడింది.ఇది పౌరులకు ప్రభుత్వ పనితీరులో పారదర్శకతను, జవాబుదారీతనాన్ని పెంచేందుకు,అవినీతిని అరికట్టేందుకు ఉపయోగపడుతుంది అన్నారు. నూతన నియోజకవర్గ అధ్యక్షులుగా ఎన్నికైన కొమ్ము మహేష్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం గురించి ప్రజల్లో ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తూ,అవగాహన సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బయ్యారపు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# లబ్దిదారులకు నూతన గృహాలు మంజూరు,








**ఏసుపాకం పెంచలయ్య వెల్లడి,**

**గూడూరు, మే 7, :**

తిరుపతి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మ్యాజిస్ట్రేట్ వారి ఆదేశాల మేరకు గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ పాశం కుమార్ సూచనల మేరకు తిరుపతి జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులైన ఏసు పాకు పెంచలయ్య, డివిజన్ అట్రాసిటీ సభ్యులైన రావూరు సురేంద్ర అభ్యర్థన మేరకు గత ఫిబ్రవరిలో జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో గాంధీనగర్ లోని 1983, 19 85 సంవత్సరములలో దివంగత,ముఖ్యమంత్రివర్యులు ఎన్టీ రామారావు హయాంలో ఎన్టీఆర్ గృహాలు నిర్మించడం జరిగింది. ఇవి పూర్తిగా శిథిలావస్థలో ఉన్నాయి వీటి స్థానంలో పి యం ఏ వై పథకం కింద క్రొత్త కాలనీలు మంజూరు చేయాలని గత మీటింగులో పెంచలయ్య కలెక్టర్ కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. వారు వెంటనే స్పందించి సంబంధిత గూడూరు హౌసింగ్ డిఇ, ఏ ఈ, వర్క్ ఇన్స్పెక్టర్ ద్వారా గాంధీ నగర్ లోన అర్హులైన వారిని సర్వే చేసి జాబితా తయారు చేయడం జరిగింది. పాత ఇళ్ళను తొలగించి తొందర్లో ఎస్సీ ఎస్టీ బీసీ కులాల అందరికీ క్రొత్త కాలనీలు మంజూరు చేస్తామని డి ఈ తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఐటిడిపి నాయకులు చల్లా శ్రీ వర్ధన్ రెడ్డి పాల్గొనడం జరిగింది.

# ఉద్యోగుల టవర్ల నిర్మాణానికి రూ.1,732.31 కోట్ల పనులకు సీఆర్డీఏ ఆమోదం

**కోర్ క్యాపిటల్ ఏరియాలో ఇప్పటి వరకూ 71 సంస్థలకు 1,050 ఎకరాలు కేటాయింపు**

**రాష్ట్ర పురపాలక & పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ**

**అమరావతి, 6 మే 2025 :**



రాష్ట్ర రాజధాని అమరావతి కోర్ క్యాపిటల్ ఏరియాలో గజిటెడ్ మరియు నాన్ గజిటెడ్ ఉద్యోగుల నివాసానికై నాలుగు ప్యాకేజీల్లో టవర్ల నిర్మాణానికై రూ.1,732.31 కోట్ల విలువైన పనుల టెండర్లకు సీఆర్డీఏ ఆమోదం తెల్పిందని రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు అధ్యక్షతన 47 వ సీఆర్డీఏ సమావేశం రాష్ట్ర సచివాలయంలో జరిగిందని, ఈ సమావేశంలో రాజధాని అమరావతి అభివృద్ధి పనులకు సంబంధించిన పలు టెండర్లను ఆమోదించడం జరిగిందన్నారు. 2014–19 మధ్య కాలంలో చేపట్టిన గజిటెడ్ అధికారుల టవర్ల నిర్మాణ పనులను పూర్తి చేసేందుకు రూ.514.41 కోట్ల విలువైన టెండర్లకు, బాహ్య మౌలిక సధుపాయాల కల్పనకు రూ.194.73 కోట్ల విలువైన టెండర్లకు సీఆర్డీఏ సమావేశం లో ఆమోదం తెల్పడం జరిగిందన్నారు. నాన్ గజిటెడ్ ఉద్యోగుల నివాసానికై తొమ్మిది టవర్ల నిర్మాణానికై రూ.506.67 కోట్ల విలువైన టెండర్లకు మరియు మరో 12 టవర్ల నిర్మాణానికి, మౌలిక వసతుల కల్పనకు రూ.517.10 కోట్ల విలువైన టెండర్లకు ఈ సమావేశంలో ఆమోదం తెల్పడం జరిగిందని మంత్రి తెలిపారు. 190 %మీణ% సామర్థ్యంగల వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్మాణానికి, ఐదేళ్ల పాటు ఆపరేషన్ మరియు నిర్వహణకై రూ.560.57 కోట్ల విలువైన టెండర్లకు మరియు ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణానికి రూ.494.86 కోట్ల విలువైన టెండర్లకు ఆమోదం తెల్పడం జరిగిందన్నారు. జాతీయ రహదారికి అనుసంధానం అయ్యే ఇ–3, ఇ–13 మరియు ఇ–15 రోడ్ల నిర్మాణానికై అవసరమైన టెండర్లను పిలిచేందుకు కూడా ఈ సమావేశంలో ఆమోదం తెల్పడం జరిగిందన్నారు. ఇ–3 సీడ్ యాక్సిస్ రోడ్డులో 1.5 కి.మి. మేర ఎలివేటెడ్ రోడ్ల నిర్మాణానికి మరియు 4.10 కి.మి. ఇ–13 రోడ్డును రూ.384.78 కోట్లుతో పొడిగించేందుకు మరియు 3.98 కి.మి. ఇ–15 రోడ్డును రూ.70 కోట్లతో పొడిగించేందుకు ఆమోదం తెల్పడం జరిగిందన్నారు. ఇప్పటి వరకూ 71 సంస్థలకు 1,050 ఎకరాలు కేటాయింపు రాష్ట్ర రాజదాని అమరావతి కోర్ క్యాపిటల్ ఏరియాలో పలు సంస్థలకు భూముల కేటాయింపుకు సంబందించి మంత్రుల బృందం సమావేశం నేడు జరిగిందని, ఈ సమావేశంలో ఏడు సంస్థలకు భూములను కేటాయించడం జరిగిందని మంత్రి తెలిపారు. న్యాయ విశ్వ విద్యాలయాలనికి 55 ఎకరాలు, క్వాంటమ్ వేలీకి 50 ఎకరాలు, ఆదాయ పన్ను శాఖకు 0.78 ఎకరాలు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి 0.78 ఎకరాలు, కోస్టల్ బ్యాంక్ హెడ్ ఆఫీసుకి 0.40 ఎకరాలు మరియు ఐఆర్సిటిసి హెూటల్స్ కి ఒక ఎకరం కేటాయించడం జరిగిందని మంత్రి తెలిపారు. అదే విధంగా బసవతారకం క్యాన్సర్ ఇన్స్టిట్యూకు గతంలో 15 ఎకరాలు ఇవ్వడం జరిగిందని, అయితే వైద్య కళాశాల నిర్మాణానికి ఇప్పుడు మరో 6 ఎకరాలను కేటాయించడం జరిగిందన్నారు. గతంలో 64 సంస్థలకు భూములను కేటాయించడం జరిగిందన్నారు. ఈ విధంగా ఇప్పటి వరకూ మొత్తం 71 సంస్థలకు 1,050 ఎకరాలను కేటాయించడం జరిగిందని మంత్రి తెలిపారు.

# కూటమిపై తిరుగుబాటు మొదలైంది: దేవినేని అవినాష్

**పెంచిన విద్యుత్ ఛార్జీలను తక్షణమే తగ్గించాలి**

**కూటమి ప్రభుత్వం రాకముందు హామీ ఇచ్చి మాట తప్పారు**

**పేద ప్రజల ఇబ్బందులు చూస్తుంటే బాధ వేస్తుంది**

**రెండు మూడు వందలు వచ్చే కరెంట్ బిల్లు నేడు వేయి రూపాయలు వస్తుంది**

**చంద్రబాబు,పవన్ కళ్యాణ్ లు ప్రజలను మోసం చేశారు**

**ఇచ్చిన హామీ ప్రకారం ఛార్జీలు తగ్గించకుండా మరింతగా పెంచారు**

**విద్యుత్ నిలయం సిఎండి కార్యాలయంలో అధికారులకు మెమరండం అందజేసిన ఎన్టీఆర్ జిల్లా వైసీపీ అధ్యక్షులు దేవినేని అవినాష్**

**విజయవాడ, 6 మే 2025 :**





విద్యుత్ చార్జీల పెంపునకు వ్యతిరేకంగా జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేస్తున్నామని ఎన్టీఆర్ జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు దేవినేని అవినాష్ అన్నారు. కరెంట్ చార్జీలు పెంచమని చెప్పిన కూటమి సంవత్సర కాలంలోనే 15వేల కోట్లు భారం వేశారని.. 200 కరెంటు బిల్లు వచ్చిన వాళ్లకు బిల్లు మోత మోగిస్తున్నాయని దేవినేని అవినాష్ మండిపడ్డారు."కరెంట్ చార్జీలు తగ్గించపోగా భారీగా పెంచారు. పెరిగిన కరెంట్ ఛార్జీలత్ ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. కూటమి పాలనలో సంక్షేమం లేదు.. అభివృద్ధి లేదు. జగన్ పాలనలో సంక్షేమం, అభివృద్ధి బాగా నడిచిందని ప్రజలు అంటున్నారు. కరెంట్ ఛార్జీలు పెంచం అని కూటమి నేతలు బాండ్లు ఇచ్చి ఓట్లు అడిగారు. నాడు బాండ్లు ఇచ్చిన ఇచ్చిన వాళ్ళు ఇప్పుడు ప్రజల్లో తిరగగలరా?. సంక్షేమం, అభివృద్ధి చేయకుండా అక్రమ అరెస్టులు చేస్తున్నారు. ఎస్సి, ఎస్టీలకు ఇచ్చిన ఉచిత విద్యుత్‌ని కూడా తొలగించారు" అని దేవినేని అవినాష్ ధ్వజమెత్తారు. అధికారులు.. ప్రతిపక్ష పార్టీల నేతలు అర్జీలు ఇస్తామన్న తీసుకోవడానికి భయపడుతున్నారు.. మేము ప్రజల తరపున పోరాటం చేస్తున్నాం. ఇప్పుడు ఏ మొహం పెట్టుకొని ప్రజల దగ్గరకు వెళ్తారు ప్రజలను మోసం చేసిన నాయకులపై భవిష్యత్ లో పోలీసులకు ఫిర్యాదు కూడా చేస్తాం ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో ఛార్జీలు పెంచకపోయిన తమ ప్రభుత్వం పై దుష్ప్రచరం చేశారు ఇప్పుడు ప్రజలక్ ఏమి సమాధానం చెబుతారు కూటమి నేతలు డబ్బులు దోచుకునే పనిలోనే ఉన్నారు అధికారుల తీరు కూడా ఆశ్చర్యంగా ఉంది . వారు ఏమైనా కూటమి నేతలు దగ్గర జీతాలు తీసుకుంటున్నారా మేము వినతిపత్రాలు ఇస్తామంటే భయంతో వణికిపోతున్నారు మేము వచ్చేది ప్రజా సమస్యలు మీద మా ఇంటిలో సమస్యలు మీద కాదు అధికారులు ప్రజలకు అన్యాయం చేస్తే జగన్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం అకాల వర్షాలతో పంట నష్టపోయినా రైతులను వదిలేశారు తడిసిన ధాన్యం కొనుగోలు చేయటం లేదు పేపర్ స్టేట్మెంట్ లు తప్ప వారిని అదుకోవటం లేదువైఎస్సార్‌సీపీ నేతలను చూస్తే అధికారులకు భయం వేస్తోంది. ప్రజలను అన్యాయం చేసిన ప్రతి అధికారిపై చర్యలు తీసుకొంటాం. విద్యుత్ చార్జీల తగ్గింపు, ఎస్సీ. ఎస్టీలకు ఉచిత విద్యుత్, సంక్షేమ పథకాల అమలు కోసం పోరాటం చేస్తాం. వర్షాల్లో దెబ్బ తిన్న రైతులకు కూటమి ప్రభుత్వం న్యాయం చేయడం లేదు. కనీసం గోని సంచులు కూడా ఇవ్వలేని పరిస్థితి ఉంది" అని దేవినేని అవినాష్ పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, ఫ్లోర్ లీడర్ వెంకట సత్యనారాయణ, వైసిపి సీనియర్ నాయకులు కడియాల బుచ్చిబాబు,కార్పొరేటర్లు,డివిజన్ ఇన్చార్జిలు పాల్గొన్నారు

మా కలం - సామాన్యుడి బలం
స్వర్ణసాగరం
RNI No : APTEL/2020/1906
జాతీయ తెలుగు దినపత్రిక






# నాలుగేళ్ల తర్వాత ఓటీటీలోకి వస్తున్న థ్రిల్లర్ సినిమా

పుష్ప సినిమాతో తెలుగు వారికి బాగా దగ్గరైన నటుడు ఫహాద్ ఫాజిల్.. ఆయన విలన్‌గా నటించిన 'ఇరుల్' మలయాళ సినిమా ఇప్పుడు తెలుగులో విడుదల కానుంది. అపరాధి టైటిల్‌తో డైరెక్ట్‌గా ఓటీటీలోకి రానుంది. 2021లో విడుదలైన ఈ మిస్టరీ థ్రిల్లర్ చిత్రానికి నసీఫ్ యూసుఫ్ ఇజుద్దీన్ దర్శకత్వం వహించారు. ఫహాద్ ఫాసిల్‌తో పాటు సౌబిన్ షాహిర్, దర్శన రాజేంద్రన్ వంటి వారు ఇందులో నటించారు. ఈ చిత్రాన్ని ఆంటో జోసెఫ్ ఫిల్మ్ కంపెనీ, ప్లాన్ జె స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించాయి. ఇప్పటికే మలయాళ వర్షన్ నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతుంది. అపరాధి పేరుతో డైరెక్ట్‌గా ఆహా తెలుగు ఓటీటీలో ఈ చిత్రం మే 8న విడుదల కానుంది. ఈ విషయాన్ని ఆ సంస్థ అధికారికంగా ప్రకటిస్తూ ఒక పోస్టర్‌ను విడుదల చేసింది. అపరాధి సినిమా మొత్తం ఒకే ఇంట్లో కేవలం మూడు పాత్రలతోనే చాలా సస్పెన్స్‌గా జరుగుతుంది. ప్రయోగాత్మకంగా తెరకెక్కిన ఈ చిత్రంలో ఫహాద్ ఫాజిల్ నెగెటివ్ షేడ్స్‌తో కూడిన క్యారెక్టర్‌లో కనిపించాడు. 2021లో కొవిడ్ కారణంగా ఈ చిత్రం డైరెక్ట్‌గా నెట్‌ఫ్లిక్స్‌లో మలయాళ వర్షన్ విడుదలైంది. అప్పట్లో చాలామంది సబ్‌టైటిల్స్‌తో ఈ మూవీని చూశారు. ఈ సినిమా రన్‌టైమ్ కేవలం 91 నిమిషాలే కావడం విశేషం. ఒక ప్రేమజంట జీవితంలోకి ఓ సీరియల్ కిల్లర్ ఎంటర్ అయితే ఎలా ఉంటుందో ఈ చిత్రం చెబుతుంది. కేవలం 30 రోజుల్లోనే ఈ మూవీ షూటింగ్‌ను పూర్తిచేసి ఓటీటీలో విడుదల చేశారు. ప్రేక్షకులను ప్రతి క్షణం సస్పెన్స్‌కు గురిచేసే ఈ చిత్రం సుమారు నాలుగేళ్ల తర్వాత తెలుగులో



# వారసుడిని సిద్ధం చేసిన మహేశ్

మహేశ్ బాబు తన ఇంట్లో నుంచి కొత్త హీరోని లాంచ్ చేసేందుకు సిద్ధమయ్యాడట. ఏంటి మహేశ్ కొడుకు గౌతమ్ ని అప్పుడే హీరోగా పరిచయం చేస్తున్నారా? ఇదంతా ఎప్పుడు జరిగింది? అని అనుకుంటున్నారా? ఇంతకీ సంగతి ఏంటంటే? సూపర్ స్టార్ కృష్ణ వారసుడిగా మహేశ్ బాబు హీరో అయ్యాడు. ఒక్కో సినిమా చేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. అంతకు ముందు కృష్ణ పెద్ద కొడుకు, మహేశ్ కి అన్నయ్య అయిన రమేశ్ బాబు కూడా హీరోగా పలు చిత్రాలు చేశారు గానీ పెద్దగా నిలదొక్కుకోలేకపోయారు. తర్వాత వ్యాపారాలు చూసుకున్నారు. కొన్నేళ్ల క్రితం అనారోగ్య సమస్యలతో ఆయన చనిపోయారు. రమేశ్ బాబుకి జయకృష్ణ అని ఓ కొడుకు ఉన్నాడు. ఇప్పుడు ఆ అబ్బాయినే హీరోగా లాంచ్ చేసే ప్లాన్ లో మహేశ్ ఉన్నాడని తెలుస్తోంది. ఇందుకోసం 'ఆర్ఎక్స్ 100', 'మంగళవారం' సినిమాల ఫేమ్ దర్శకుడు అజయ్ భూపతిని తీసుకున్నారని సమాచారం. మహేశ్ బాబుని లాంచ్ చేసిన నిర్మాత అశ్వనీదత్.. జయకృష్ణని కూడా హీరోగా పరిచయం చేయబోతున్నారని ఇండస్ట్రీలో టాక్. ప్రస్తుతం అంతా ఫిక్స్ అయినప్పటికీ, త్వరలో ఈ విషయమై క్లారిటీ ఇస్తారు. ఇకపోతే మహేశ్.. రాజమౌళి సినిమా బిజీలో

# చిరు - అనిల్ రావిపూడి ప్రాజెక్ట్ సెట్స్‌పైకి వెళ్ళేది అప్పుడేనా?

అగ్ర కథానాయకుడు చిరంజీవి కొత్త సినిమాను షురూ చేసిన విషయం తెలిసిందే. ఇటీవలే 'సంక్రాంతికి వస్తున్నాం'తో బ్లాక్‌బస్టర్ హిట్ అందుకున్న దర్శకుడు అనిల్ రావిపూడితో తన కొత్త ప్రాజెక్ట్‌ను మొదలుపెట్టాడు. మెగా157 అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ ప్రాజెక్ట్ రాబోతుండగా.. ఉగాది పండుగ రోజున పూజా కార్యక్రమాలతో ఈ చిత్రం ప్రారంభమైంది. షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి, చిరంజీవి కుమార్తె సుస్మిత సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తుండగా.. చిరంజీవి ఈ చిత్రంలో తన నిజ పేరైన శంకర్ వరప్రసాద్ పాత్రలో కనిపించనున్నారు. అయితే ఈ సినిమా షూటింగ్‌కి సంబంధించి తాజాగా ఒక అప్‌డేట్ వైరల్‌గా మారింది. ఈ సినిమా షూటింగ్‌ను మే 22 నుంచి ప్రారంభించనున్నట్లు సమాచారం. ప్రస్తుతం చిరంజీవి 'విశ్వంభర' సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఆ చిత్రం పూర్తయిన వెంటనే అనిల్ రావిపూడి డైరెక్షన్‌లో కొత్త సినిమా సెట్స్‌పైకి వెళ్లనున్నారు. అలాగే అనిల్ రావిపూడి ప్రస్తుతం ఈ సినిమా సెకండ్ హాఫ్ స్క్రిప్ట్‌ను వైజాగ్‌లో రాస్తున్నారు. ఈ చిత్రంలో చిరంజీవి ద్విపాత్రాభినయం చేయనున్నట్లు తెలుస్తోంది. చిరంజీవి సరసన నయనతార, క్యాథరీన్ త్రెసా నటించనున్నారని సమాచారం. అలాగే, సీనియర్ నటుడు వెంకటేష్ ఈ సినిమాలో గెస్ట్ రోల్‌లో కనిపించనున్నారని తెలుస్తోంది. సంగీత దర్శకుడు భీమ్స్ సెసిరోలియో ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం 2026 సంక్రాంతికి విడుదల కానుంది.



# మెట్ గాలా అనగానే మొదటిసారి భయపడ్డాను



బాలీవుడ్ బాద్షా షారుఖ్ ఖాన్ మొట్టమొదటిసారిగా మెట్ గాలా 2025 వేడుకలో పాల్గొన్న విషయం తెలిసిందే. ఈ వేడుకలకు హాజరైన తొలి భారతీయ నటుడిగా రికార్డు సృష్టించారు. న్యూయార్క్‌లోని మెట్రోపాలిటన్ మ్యూజియం ఆఫ్ ఆర్ట్స్‌లో జరిగిన ఈ వేడుకలో తొలిసారి కనిపించి ప్రపంచం దృష్టిని ఆకర్షించారు కింగ్ ఖాన్ షారుక్. ఈ సందర్భంగా వేడుకలో తన అనుభవాలను పంచుకున్నారు. తాను ఈ వేడుకకు హాజరయ్యేముందు చాలా భయపడ్డానని షారుఖ్ తెలిపాడు. ప్రముఖ డిజైనర్ సబ్యసాచి తనను ఒప్పించడంతోనే తాను మెట్ గాలాకు వచ్చానని ఆయన చెప్పారు. షారుఖ్ మాట్లాడుతూ.. ఏదైన వేడుకకి వెళ్లాలంటే నాకు చాలా సిగ్గు. అందుకే ఎక్కువ రెడ్ కార్పెట్ ఈవెంట్‌లకు హాజరు కాలేదు. ఇది నాకు మొదటిసారి. నిజానికి నేను చాలా నర్వస్‌గా ఉన్నాను, ఇప్పుడే ఇక్కడి నుంచి పారిపోవాలని ఉందని అని అన్నారు. అయితే, తన పిల్లలైన ఆర్యన్, సుహానా, అబ్రామ్ ఈ వేడుక గురించి చాలా ఉత్సాహంగా ఉన్నారని షారుఖ్ తెలిపారు. "నా పిల్లలు మెట్ గురించి చాలా ఎగ్జైటెడ్‌గా ఉన్నారు. బహుశా వాళ్ల కోసమే నేను ఇక్కడకు వచ్చాను. సబ్యసాచి నన్ను రమ్మని అడిగినప్పుడు వాళ్లు 'వావ్!' అన్నారు. నన్ను పిలిచారని వాళ్లు ఆశ్చర్యపోయారో, లేక నేను బాగా కనిపిస్తానని అనుకున్నారో నాకు ఇంకా అర్థం కాలేదు" అని షారుఖ్ నవ్వుతూ చెప్పారు. సబ్యసాచి మాట్లాడుతూ.. షారుఖ్ ఖాన్ ప్రపంచంలోనే అత్యంత ప్రసిద్ధ వ్యక్తుల్లో ఒకరని, ఆయనకు లెజెండరీ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉందని అన్నారు. షారుఖ్‌ను బ్లాక్ డాండీగా చూపించడం తమ ఉద్దేశమని, ఆయనను ఆయనలాగే చూపించాలని తాము కోరుకున్నామని సబ్యసాచి తెలిపారు. షారుఖ్ ఖాన్ మెట్ గాలాలో ధరించిన దుస్తులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆయన ఒక పొడవైన బ్లాక్ కోటు, టస్మానియన్ సూపర్‌ఫైన్ ఉన్నితో తయారు చేయబడిన చొక్కా మరియు ప్యాంటు ధరించారు. దీనికి తోడుగా ఆయన మెడలో 'కె' అనే అక్షరం ఉన్న లాకెట్టు మరియు చేతిలో పులి తల ఆకారంలో ఉన్న కర్రను పట్టుకున్నారు. షారుఖ్ మొదటిసారి మెట్ గాలాకు హాజరు కావడంతో ఆయన అభిమానులు చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఆయన లుక్ మరియు ఆయన మాటలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# రూ.160 కోట్ల క్లబ్‌లో మోహన్ లాల్ 'తుడరుమ్'.. ఒకేసారి రెండు బ్లాక్ బస్టర్‌లు

మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్ నటించిన తాజా చిత్రం 'తుడరుమ్' బాక్సాఫీస్ వద్ద సంచలనాలు సృష్టిస్తోంది. విడుదలైన మొదటిరోజు నుంచే హౌజ్‌ఫుల్ కలెక్షన్లతో దూసుకుపోతున్న ఈ చిత్రం తాజాగా 11 రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ. 160 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించింది. కేవలం ఇండియాలోనే రూ. 75 కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టింది. ముఖ్యంగా మలయాళ భాషలో విడుదలైన వెర్షన్‌కు ప్రేక్షకుల నుంచి విశేషమైన స్పందన లభిస్తోంది. మార్చి 27న ఎంపురాన్ అంటూ వచ్చి బ్లాక్ బస్టర్ అందుకున్న మోహన్ లాల్ ఈ సినిమా తర్వాత నెల రోజులు కూడా గ్యాప్ తీసుకోకుండానే తుడరుమ్‌ని విడుదల చేశాడు. ఏప్రిల్ 25న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ఫస్ట్ షో నుంచే పాజిటివ్ రావడంతో జనాలు థియేటర్లకి క్యూ కడుతున్నారు. దీంతో ఎల్2 ఎంపురాన్ తర్వాత తుడరుమ్ చిత్రం మోహన్‌లాల్ కెరీర్‌లో మరో మైలురాయిగా నిలిచిందని ప్రేక్షకులు చెబుతున్నారు. 'తుడరుమ్' చిత్రానికి థరుణ్ మూర్తి దర్శకత్వం వహించగా.. ఈ సినిమాలో మోహన్‌లాల్ సరసన శోభన నటించింది. ప్రకాష్ వర్మ, బిను పప్పు వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషించారు.

